మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

అవినీతిమయంగా రేవంత పాలన




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 23 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 21 జనవరి 2025




## దావోస్‌లో ఇద్దరు తెలుగు సీఎంల భేటీ

**హైదరాబాద్,20 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు సీఎంలు మంత్రులు హాజరయ్యారు. మంత్రులతో కలిసి దావోస్ పర్యటనకు వెళ్లిన సమయంలో అరుదైన కలయిక జరిగింది. జ్యూరిచ్ చేరుకున్న ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు, అధికారుల బృందం..

వివరాలు 2లో

# దావోస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

- పెట్టుబడులు లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం

**హైదరాబాద్,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం దావోస్ చేసుకుంది. ఆయనవెంట ఐటిశృాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ ఇతర ప్రతినిధులు ఉన్నారు. సింగపూర్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని ఆదివారం రాత్రి దావోస్ పర్యటనకు బయలు దేరింది. దావోస్‌లో నాలుగు రోజుల పాటు జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో పాల్గొంటారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా తెలంగాణకు ఉన్న సానుకూలతలను చాటి చెప్పి పెట్టుబడులను తెచ్చే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి బృందం దావోస్ పర్యటనకు వెళ్లింది. పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా

వివరాలు 2లో



## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

- ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి
- తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్
- హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్...ముఖేశ్ అంబానీ



**వాషింగ్టన్, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు,

వివరాలు 2లో

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

- కేసీఆర్ పాలనలో హ్యాపీగా కార్మికులు
- మూడుసార్లు జీతాలు పెంచిన దేవుడు కేసీఆర్
- అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచాం : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్,20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ రాష్ట్రంలో పని చేసే కార్మికుల అభివృద్ధి కోసం నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో కృషి చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. సఫాయి అన్న.. నీకు సలాం అన్న సీఎం ఈ దేశంలో ఎవరూ లేరు.. కేవలం కేసీఆర్ మాత్రమే అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్ హమాలీలు, ఆటో డ్రైవర్ల కోసమే కాదు.. అందరి కోసం పని చేశారు. కార్మికుల ఇబ్బందులు, చికాకులు పరిష్కరించేందుకు కేసీఆర్ ఎంతో కృషి చేశారు. జీహెచ్ఎంసీలో సఫాయి కార్మికులకు మూడు సార్లు జీతాలు పెంచారు. తెలంగాణ ఏర్పడక ముందు నాటి ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్లను గుర్రాలతో తొక్కించారు. కానీ కేసీఆర్ ప్రభుత్వం వారిని పెద్ద మనసుతో ఆశీర్వదించింది. అంగన్‌వాడీల జీతం రూ. 4500 ఉంటే రూ. 13650కు పెంచారు. మినీ అంగన్‌వాడీలకు రూ. 2200 ఉంటే రూ.7800 చేశారు. ఇటీవల హైదరాబాద్ నగరంలో ఆశా వర్కర్ల పట్ల పోలీసుల అసభ్యంగా ప్రవర్తించారు.

వివరాలు 2లో



## రాహుల్ గాంధీకి ఊరట

- క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. 2018 లో బెంగళూరులో జరిగిన విలేకరుల సమావేశంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై రాహుల్ గాంధీ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా ఓ హత్య కేసులో నిందితుడని రాహుల్ ఆరోపించారు. ఆ ఘటనలో రాహుల్‌పై క్రమినల్ డిఫమేషన్ కేసు బుక్ చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ కార్యకర్త నవీన్ ఝా పరువు

వివరాలు 2లో

## అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

- రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ: మంత్రి పొన్నం ప్రభాకర్




**హైదరాబాద్, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు జారీ చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసిందని, రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియని, చివరి లబ్ధిదారుల వరకు అందిస్తామని

వివరాలు 2లో

# కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

- పసుపుబోర్డు వ్యాఖ్యలపై రఘునందన్ రావు సెటైర్లు




**సంగారెడ్డి, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పసుపు బోర్డు తమ వల్లే వచ్చిందన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు సెటైర్లు వేశారు. కవిత మంచి డాక్టర్ కు చూపెట్టుకుని తర్వాత మాట్లాడాలని సూచించారు. జైల్లో ఉన్నప్పుడు కవిత ఆరోగ్యం బాగోలేదని వార్తలు వచ్చాయి... చెల్లె కవిత ఇప్పటికి ఆస్పత్రుల చుట్టూ తిరుగుతుంది... మంచి డాక్టర్ కి చూపిస్తే ఆమె ఆరోగ్యం బాగుపడుతుంది. ఆ తర్వాత ప్రెస్ మీట్ పెడితే బాగుంటుందని రఘునందన్ రావు అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ కి రైతులు ఎందుకు గుర్తుకు రాలేదని రఘునందన్ రావు ప్రశ్నించారు. ఎర్రవల్లి ఫామ్ హౌస్ చుట్టూ ఉన్న గ్రామాల్లో రైతులు ఆత్మహత్య చేసుకున్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదు. అధికారం పోయాక రైతులపై కేటీఆర్ కి ప్రేమ పెరిగి రైతు ధర్నాలు చేస్తున్నాడని విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ హయాం లోనే అంబేద్కర్ కి అవమానం జరిగింది. కాంగ్రెస్ ఐదున్నర దశాబ్దాలు అధికారంలో ఉండి ఏనాడూ అంబేద్కర్ ని గౌరవించలేదు.కేవలం అంబేద్కర్ జయంతి, వర్ధంతులు తప్ప కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదు. 1950లో

వివరాలు 2లో

## ఇందిరమ్మ ఇళ్ల కోసం మరో అవకాశం

- నేటి నుంచి గ్రామ సభల్లో దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు మరో అవకాశం ఇవ్వాలని నిర్ణయించింది రాష్ట్ర ప్రభుత్వం. 21 నుంచి జరిగే గ్రామ సభల్లో వీటి కోసం అప్లికేష న్లు స్వీకరిం చాలని కలెక్టర్లను ఆదేశించారు సీఎస్ శాంతి కు మారి. దీనికి సంబంధించి గైడ్స్ లైన్స్ తో సర్క్యులర్ పంపిం చారు. గ్రామ సభల్లో కొత్త రేషన్ కార్డులతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో పేర్లు చేర్చడానికి దరఖాస్తులు స్వీకరించాలి. ఒకే కుటుంబం నుంచి వేరే పడ్తున్న కుటుంబాలకు కొత్త కార్డులు ఇచ్చేందుకు అప్లికేషన్లు తీసుకోవాలి. కుటుంబ పెద్దతో పాటు ఇతర కుటుంబ సభ్యుల వివరాలు, వారి ఆధార్ కార్డులు, కులం, మొబైల్ నంబర్, చిరునామా వంటి వివరాలను తీసుకోవాలని గైడ్ లైన్స్‌లో స్పష్టం చేశారు.



# మళ్లీ తెలంగాణలో పడిపోతున్న ఉష్ణోగ్రతలు



**హైదరాబాద్,20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా చల్లని గాలులు వీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. చలి విపరీతంగా ఉండడంతో ఆయా ప్రాంతాల ప్రజలు వణికి పోతున్నారు. వృద్ధులు, చిన్న పిల్లలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. పలు ప్రాంతాల్లో పొగ మంచు కూడా దట్టంగా కురుస్తోంది. దీంతో వాహనదారులు, రైతులు ఇబ్బందులు పడుతు న్నారు వారం రోజుల తర్వాత సోమవారం ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం అయ్యాయి. హైదరాబాద్ నగర శివార్లతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఆదివారం సాయంత్రం నుంచి సోమవారం ఉదయం వరకు నగర శివార్లలోని మొయినా బాద్‌లో 9.4 డిగ్రీల సెల్సి యస్ ఉష్ణోగ్రతలు నమోదు కాగా, కుమ్రం భీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, సంగారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో పలు చోట్ల 6.5 డిగ్రీల నుంచి 9 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. రాబోయే మూడు రోజుల పాటు పలు ప్రాంతాల్లో ఈ ఉష్ణోగ్రతలు కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. 5 నుంచి 10 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఈ మూడు రోజుల్లో పొద్దున్నే పొగమంచు దట్టంగా కురిసే అవకాశం ఉందని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచించారు.

## దావోస్‌లో ఇద్దరు తెలుగు సిఎంల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

అదే ఎయిర్ పోర్టులో అప్పటికే అక్కడ ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల బృందం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలుగు రాష్ట్రాల ఇద్దరు సీఎంలు, మంత్రులు ఒకే చోట కలిసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. చిత్రంలో సీఎం రేవంత్ రెడ్డి, ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రులు లోకేష్, శ్రీధర్ బాబు, కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహననాయుడు ఉన్నారు. మంత్రి శ్రీధర్ బాబు భుజంపై చేతులేసి.. షేక్ హ్యాండ్ ఇస్తున్నారు సీఎం చంద్రబాబు. ఉదయం జ్యూరిచ్ ఎయిర్ పోర్టులో వీళ్ల మీటింగ్ జరిగింది.తెలుగు రాష్ట్రాలకు పెట్టుబడులపై లక్ష్యంగా.. తెలంగాణ, ఏపీ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, అధికారుల బృందం దావోస్ లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరైంది.

## రాహుల్ గాంధీకి ఊరట

(మొదటి పేజీ తరువాయి)

నష్టం కేసు దాఖలు చేశారు. దీనిపై ట్రయల్ కోర్టు విచారణ జరిపింది. విచారణ సందర్భంగా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలన్న రాహుల్ అభ్యర్థనను కోర్టు తిరస్కరించింది. దీంతో రాహుల్.. జార?ండ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఈ విషయంలో జోక్యం చేసుకోవడానికి జార?ండ్ కోర్టు నిరాకరించింది. దీంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. క్రిమినల్ పరువునష్టం కేసుకు సంబంధించి ట్రయల్ కోర్టులో తనపై విచారణను రద్దు చేయాలని క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన దేశ అత్యున్నత న్యాయస్థానం.. ట్రయల్ కోర్టులో ఈ కేసు విచారణపై స్టే విధించింది. ఈ మేరకు జార్ఖండ్ ప్రభుత్వానికి, బీజేపీ నేత నవీన్ ఝూకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లోగా సమాధానాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది.

## యాదాద్రీశుడి ఆదాయం రూ.4,17,13,596

**యాదగిరిగుట్ట,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.4,17, 13,596 లు చేకూరింది.గత 47 రోజులుగా వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు హుండీలలో సమర్పించిన నగదు, నగల కానుకల లెక్కింపు పర్వం దేవస్థానం చేపట్టింది. కొండకింద ఆధ్యాత్మిక వాడలోని శ్రీసత్య నారాయణస్వామి వ్రత మండపంలో సోమవారం చేపట్టిన లెక్కింపులో ఆలయ ఉద్యోగులు,కల్యాణకట్ట సిబ్బంది,అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు,భక్తులు,మహిళా సేవ సమాఖ్య బృందాలు పాల్గొన్నాయి. కొనసాగిన లెక్కింపులో నగదు రూ.4,17, 13,596, మిశ్రమ బంగారం 229 గ్రాములు, వెండి7,050 గ్రాములు చేకూరినట్లు ఈవో భాస్కరరావు తెలిపారు. ఎస్పీఎఫ్ జవాన్లు,సీసీ కెమెరాల నిఘా మధ్య ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కింపు పర్వం కొనసాగింది.

## కవితమ్మ డాక్టర్‌కు చూపించుకుంటే మంచిది

(మొదటి పేజీ తరువాయి)

నామినేటెడ్ ప్రధానిగా ఉన్నప్పుడే జవహర్ లాల్ నెహ్రూ రాజ్యాంగానికి తూట్లు పొడిచారు. రెండోసారి ప్రధానిగా ఇందిరాగాంధీ ఎమ్జ్గ÷న్సీ తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని రఘునందన్ రావు విమర్శించారు.

## అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై కాల్పులు

### - చైతన్యపురికి చెందిన యువకుడు మృతి

**హైదరాబాద్,20 (పిసిడబ్ల్యూ న్యూస్):** అమెరికాలో హైదరాబాద్ యువకుడిపై దుండగులు కాల్పులకు పాల్పడ్డారు. ఈ ఘటనలో చైతన్యపురికి చెందిన రవితేజ మృతి చెందాడు. అతని మరణ వార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మాస్టర్స్ చదివేందుకు 2022లో రవితేజ అమెరికా వెళ్లినట్లు సమాచారం. దీనిపై ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

## గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024' ప్రకటన

**హైదరాబాద్,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** 'గవర్నర్ ప్రతిభా పురస్కా రాలు-2024' అవార్డులను తెలంగాణ గవర్నర్ కార్యాలయం ప్రకటించింది. ఈ అవార్డులకు ఎంపికైన 8 మంది జాబితాను వెల్లడించింది. వివిధ రంగాల్లో సేవలందించిన వ్యక్తులు, సంస్థలకు ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ నెల 26న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఈ అవార్డులను అందించనున్నారు. గవర్నర్ కార్యాలయ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ప్రకటన విడుదల చేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు రంగాలకు చెందిన వారికి ఏటా పురస్కారాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ, దివ్యాంగుల సంక్షేమం, క్రీడలు, సాంస్కృతిక విభాగాల్లో గత ఐదేళ్లుగా ఉత్తమసేవలు అందిస్తున్న వారికి గవర్నర్ ప్రతిభా పురస్కారాలు ఇవ్వనున్నారు. సంస్థలు, వ్యక్తులకు వేర్వేరు కేటగిరీ ల్లో ఈ అవార్డులు ఉంటాయి. అవార్డు కింద రూ.2 లక్షలు, జ్ఞాపిక ఇవ్వనున్నారు. అవార్డుకు ఎంపికైన వారిలో ..దుశర్ల సత్యనారాయణ, అరికపూడి రఘు, పారా ఒలింపిక్ విజేత జీవాంజి దీప్తి, ప్రొఫెసర్ ఎం.పాండురంగారావు, పి.బి.కృష్ణ భారతికి సంయుక్తంగా, ధ్రువాంశు ఆర్గనైజేషన్, ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి, ఆదిత్య మెహతా ఫౌండేషన్, సంస్కృతి ఫౌండేషన్ ఉన్నాయి.

## అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. దేశ, విదేశీ అతిథులతో క్యాపిటల్ హిల్ రోటుండా కిటకిటలాడింది.ప్రమాణస్వీకారోత్సవానికి ముందు జో బైడెన్‌ను కలిసేందుకు ట్రంప్ శ్వేత సౌధానికి వెళ్లగా.. ఆయనకు బైడన్ దంపతులు సాదరస్వాగతం పలికారు. పరస్పరం కరచాలనం చేసుకున్నారు. అనంతరం శ్వేతసౌధం నుంచి వాషింగ్టన్ డీసీ క్యాపిటల్ హిల్‌లోని రోటుండా ఇండోర్‌లో జరిగే ప్రమాణస్వీకారోత్సవానికి జో బైడెన్, ట్రంప్ ఒకే వాహనంలో వెళ్లారు. భారత్ తరపున ఈ ప్రమాణస్వీకారోత్సవానికి కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీ తరపున హాజరైన జైశంకర్.. ట్రంప్‌నకు మోదీ రాసిన లేఖను అందజేసారు. మెరికా అధ్యక్షుడి ప్రమాణస్వీకార వేడుకకు భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అరుదైన గౌరవం తనకు దక్కిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు ముకేశ్ అంబానీ దంపతులు సైతం హాజరయ్యారు. పలువురు అమెరికా మాజీ అధ్యక్షులు సతీసమేతంగా ఈ వేడుకకు విచ్చేశారు. బిల్ క్లింటన్, హిల్లరీ క్లింటన్, జార్జి డబ్ల్యూ బుష్, లారా బుష్ తదితరులు విచ్చేశారు. బరాక్ ఒబామా హాజరైనప్పటికీ మిచెల్లీ ఒబామా మాత్రం ఈ వేడుకకు రావడంలేదని ముందే ప్రకటించారు. అమెరికా సుప్రీంకోర్టుకు చెందిన తొమ్మిది మంది జడ్జిలు ఈ వేడుకకు హాజరయ్యారు. ట్రంప్ క్యాబినెట్‌లో చోటు దక్కించుకున్న నేతలతో పాటు వివేక్ రామస్వామి, టెస్లా అధిపతి ఎలాన్ మస్క్, జెఫ్ బెజోస్, మార్క్ జుకర్ బర్గ్, టిమ్ కుక్, సుందర్ పిచాయ్ తదితరులు పాల్గొన్నారు.

## దావోస్ చేరుకున్న సిఎం రేవంత్ బృందం

(మొదటి పేజీ తరువాయి)

దావోస్‌లో రేవంత్ రెడ్డి పర్యటన కొనసాగుతుంది. ప్రపంచ అగ్రశ్రేణి పరిశ్రమలు, సంస్థల అధినేతలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీకానున్నారు. పెట్టుబడుల గమ్యస్థానంగా తెలంగాణను ప్రపంచానికి పరిచయం చేసేందుకు దావోస్ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోంది. గత ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా రాష్ట్రానికి రూ.40 వేల కోట్ల పెట్టుబడులను ప్రభుత్వం సమీకరించింది. ఈసారి అంతకు మించి పెట్టుబడులను తేవడమే లక్ష్యంగా తమ పర్యటన కొనసాగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల అధికారులతో సమీక్షలో వెల్లడించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు, రాష్ట్రంలో చేపడుతున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులతో అంతర్జాతీయ దిగ్గజ కంపెనీలు పెట్టుబడులకు ఆసక్తి ప్రదర్శిస్తాయనే ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు హైదరాబాద్ అడ్డాగా మారింది. ఐటీ, ఏఐ, ఫార్మా, తయారీ రంగాలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలతోపాటు ఇటీవల ప్రకటించిన పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి విధానం (క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ)పై ప్రముఖ కంపెనీలు ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి. గత ఏడాది దావోస్ పర్యటనతోపాటు అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వచ్చాయి. కాగా రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో మరో భారీ ఐటీ పార్కు ఏర్పాటు కానుంది. రూ.450 కోట్లతో కొత్త ఐటీ పార్కును ఏర్పాటు చేసేందుకు సింగపూర్‌కు చెందిన క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ముందుకు వచ్చింది. సుమారు 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో అత్యాధునిక సౌకర్యాలతో ఈ ఐటీ పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్ వేదికగా మంగళవారం నుంచి నాలుగు రోజులపాటు జరిగే 'ప్రపంచ ఆర్థిక ఫోరం' వార్షిక సదస్సులో ఈ బృందం పాల్గొననుంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కంపెనీలు ఈ సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో.. ఆ వేదికపై తెలంగాణలో కంపెనీల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలను వివరించి, హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి పెట్టుబడుల గమ్యస్థానంగా పరిచయం చేయనున్నారు.

# సఫాయి అన్నకు సలాం కొట్టిన ఒకే ఒక్కడు కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సీఎం రేవంత్ రెడ్డి మాదిరిగానే పోలీసులు కూడా ప్రవర్తించారు. ఆశావర్కర్లకు జీతాలు రూ. 2500 ఉంటే రూ. 9750 దాకా తీసుకువెళ్లాం. ఉపాధి హామీలో పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు కూడా జీతాలు పెంచినం. అన్ని రంగాల్లో పని చేసే కార్మికులను గుండెల్లో పెట్టుకున్నామని కేటీఆర్ తెలిపారు. హోంగార్డుల విషయం బాధాకరం. మొన్న ఒక హోంగార్డు కలిసి కళ్లల్లో నీళ్లు పెట్టుకున్నడు. రూ. 9 వేలు ఉండే జీతాన్ని రూ. 25 వేలు చేసిండు కేసీఆర్.. ఆయన దేవుడు. ఎందుకు ఓడగొట్టారు. ఆయన ఉంటే మాకు ఇంకా లాభం జరిగేది. పోలీసులతో సమానంగా పే స్కేలు వచ్చేది.. మూడు పూటల అన్నం తింటున్నాం అంటే కేసీఆర్ పుణ్యమే అని ఆ హోంగార్డు చెప్పి బాధపడ్డాడని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల కంటే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 73 శాతం వేతనాలు పెంచారు. దేశంలో అత్యధిక జీతాలు పొందుతున్న ఉద్యోగులు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులే. ఇది చిన్న విషయం కాదు. కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పీఆర్సీ వర్తింపజేశాం. అలాగే నాలుగున్నర లక్షల మంది బీడీ కార్మికులకు పెన్షన్లు ఇచ్చాం. 26 లక్షల మంది ప్రయివేటు డ్రైవర్లకు 5 లక్షల జీవిత బీమా ఇచ్చారు కేసీఆర్. వైద్య రంగం, మున్సిపల్ రంగంలో జీతాలు పెంచుకుంటూ పోయామని కేటీఆర్ తెలిపారు.

## మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్థుల పోరుబాట

- మైలారం గ్రామంలో ఆందోళనకు దిగిన స్థానికులు
- ఆందోళనకారుల అరెస్ట్‌తో గ్రామంలో ఉద్రిక్తత



**నాగర్ కర్నూల్,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం మైలారంలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. 'మైనింగ్ వద్దు.. గుట్ట ముద్దు' అనే నినాదంతో రైతులు నేటి నుంచి రిలే నిరాహార దీక్షలకు సన్నద్ధమయ్యారు. దీంతో పోలీసులు ముందస్తుగా పలువురు రైతులు, స్థానికులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తమ గ్రామానికి చెందిన రైతులను అక్రమంగా అరెస్ట్ చేశారని, వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ? గ్రామస్తులు పెద్ద ఎత్తున మహిళలు, రైతులు రోడ్డుపైకి చేరి నిరసనకు దిగారు. అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. పురుగుల మందు డబ్బాతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన ఉధృతం చేశారు. గ్రామంలోనికి పోలీసులను రానీయకుండా ముళ్లకంచెలు వేశారు. మైలారం గ్రామస్తులు చేపట్టిన ఈ ఆందోళనకు మద్దతు తెలపడానికి హైదరాబాద్ నుండి బయలుదేరి వచ్చిన పౌరహక్కుల నేతలు ప్రొఫెసర్ హరగోపాల్, గడ్డం లక్ష్మణ్ లను కూడా పోలీసులు వెల్దండ వద్ద అడ్డగించి అరెస్టు చేసి పీఎస్‌కు తరలించారు. దీంతో మైలారం గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మైనింగ్ కు వ్యతిరేకంగా గ్రామస్తుల నిరసన కొనసాగుతోంది. అయితే రైతులు, గ్రామస్తులను పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అక్రమ అరెస్టులు ఆపాలంటూ గ్రామస్తులు డిమాండ్ చేసారు. గ్రామానికి పోలీసులు రాకుండా కంచె ఏర్పాటు చేశారు. మైలారం గ్రామంలో ఉండే గుట్టపై క్వార్ట్జ్ ఖనిజాలను మైనింగ్ చేసేందుకు అనుమతులు లభించాయి. ఈ నేపథ్యంలో గత కొంత కాలంగా అక్కడ మైనింగ్ జరుగుతోంది. అనుమతుల నియమాలకు వ్యతిరేకంగా ఈ మైనింగ్ జరుగుతోందని పేర్కొంటూ గ్రామస్తులు గత కొద్ది రోజులుగా ఆందోళన చేపట్టారు. మైనింగ్‌పై ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరగలేదని, గ్రామ తీర్మానం కూడా ఫేక్‌గా సృష్టించి మైనింగ్ జరుపుతున్నారని గ్రామస్తులు ఆందోళన చేస్తున్నారు.ఈ ఆందోళన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించేందుకు ఇటీవల హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. దీనికి ప్రొఫెసర్ హరగోపాల్ కూడా సంఘీభావం తెలిపారు. దీంతో సోమవారం నుంచి రిలే నిరాహారదీక్షలు చేపట్టాలని గ్రామ సభ తీర్మానించింది. దీనికి హరగోపాల్‌ను ముఖ్య అతిథిగా పిలిచారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు సోమవారం తెల్లవారుజాము 4 గంటలకు గ్రామానికి వచ్చి నిరసనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ క్రమంలో గ్రామంలో ఉద్రిక్తత నెలకొంది. మహిళలు గ్రామంలో రోడ్డుకు అడ్డంగా కంచె వేసి పోలీసులు రావద్దంటూ మహిళలు పురుగుల మందు డబ్బాలు పట్టుకుని నిరసన చేపట్టారు. చాలా కాలంగా మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామస్తులు పోరాటం చేస్తున్నా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో మైలారం గ్రామంలో సోమవారం తెల్లవారుజాము నుంచి ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. మైలారం మైనింగ్ వెలికితీత కార్యక్రమాన్ని నిలిపివేయాలని గత మూడు నెలలుగా ఆ గ్రామస్తులు శాంతియుత పోరాటం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో రైతులు, ప్రజలు రిలే నిరాహార దీక్షలకు పూనుకున్నారు. దీంతో పోలీసులు గ్రామానికి చేరుకొని మహిళలను, రైతులను అరెస్ట్ చేశారు. అలాగే అచ్చంపేటలో ఉన్న మైలారం గ్రామ పరిరక్షణ కమిటీ అధ్యక్షుడిని కూడా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీంతో గ్రామంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది.

# అర్హులందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.సోమవారం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో మంత్రి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి తో కలిసి జిహెచ్ఎంసి హైదరాబాద్ నగర పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే పురోగతిపై జిహెచ్ఎంసి కమిషనర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రేషనింగ్ అధికారి జిల్లా సరఫరా అధికారికి జోనల్ కమిషనర్లు, ఆయా ఉన్నతాధికారులతో సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎవరు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉన్న వారితో పాటు ఇంటి స్థలం లేని వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించే ప్రయత్నం చేస్తు న్నామని తెలిపారు. రేషన్ కార్డులకు ఇప్పటి వరకు దరఖాస్తు చేయనివారు వార్డు సభలలో దరఖాస్తు చేసుకోవచ్చని, వార్డు సభలలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించడంతో పాటు గతంలో ప్రజాపాలన సేవా కేంద్రాలలో వచ్చిన దరఖాస్తులను, ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. రేషన్ కార్డుల మంజూరికి గాను దరఖాస్తులను స్వీకరించే ప్రక్రియ నిరంతరం కొనసాగుతు ందని మంత్రి స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయిలో ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలన్నారు. అధికారులందరూ టీమ్‌గా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలాంబర్తి, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, వెంకన్న, ఉపేందర్ రెడ్డి, రవికిరణ్, అడిషనల్ కమిషనర్ అలివేలు మంగ తాయారు, శివకుమార్ నాయుడు, సంబంధిత అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రేవంత్ మాటలు కోటలు.. చేతలు గల్లీ కూడా దాటవు

- రాష్ట్రంలో కనీసం జీతాలు కూడా ఇవ్వలేని స్థితి : హరీశ్‌రావు

**హైదరాబాద్,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కోటలు దాటుతాయని కానీ చేతలు మాత్రం గల్లీ కూడా దాటదని, ప్రతి నెలా మొదటి తారీఖున ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నామన్న సీఎం, మంత్రుల మాటలు నేతి బీరకాయలో నెయ్యిచందంగా మారాయని అనేకసార్లు రుజువయ్యాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకే కాదు.. మహిళల హక్కులను కాపాడే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మహిళా కమిషన్ సభ్యులకు గత సంవత్సర కాలం నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు ఇవ్వడం లేదని తాజాగా నా దృష్టికి వచ్చింది అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో మహిళా కమిషన్‌కు రూ. 2 కోట్ల 42 లక్షలు కేటాయించినప్పటికీ విడుదల చేసింది రూ. 20 లక్షలకు మించి లేదు. న్యాయమూర్తులతో సమానంగా వ్యవహరించబడే మహిళా కమిషన్ సభ్యులకే జీతాలు చెల్లించలేక పోతే ఈ ప్రభుత్వం సామాన్య మహిళల హక్కులను ఏ విధంగా కాపాడుతుంది..? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. వెంటనే మహిళా కమిషన్ సభ్యుల పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, ఇక నుంచి మొదటి తారీఖునే మహిళా కమిషన్ సభ్యులకు జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరుతున్నానని హరీశ్‌రావు తెలిపారు.

## అవినీతిమయంగా రేవంత పాలన

- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణ



**నిజామాబాద్,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేవంత్ ప్రభుత్వ పాలన పూర్తి అవినీతి మయంగా మారిందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో రాజ్యాంగ సంవిధాన గౌరవ ధివస్‌పై సోమవారం వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పసుపు బోర్డు దేశానికే గర్వకారణమని చెప్పారు. పసుపు బోర్డు సాధించిన ఎంపీ ధర్మపురి అరవింద్‌కు అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో 13 కుంభకోణాలు జరిగాయని.. వాటిని ఆధారాలతో సహా బయట పెట్టినా చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఎఫ్.అర్.బి.ఎం పరిధిని దాటి విపరీతంగా అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. ఇన్ని అప్పులు చేసినప్పటికీ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా ఎందుకు పూర్తిగా అమలు చేయలేక పోతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ స్వార్థం కోసం పనిచేస్తే , బీజేపీ ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తుందని ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు.

# రూ. 750కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు



**హనుమకొండ, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రానన్ని నిధులతో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రూ. 750కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. సోమవారం ధర్మసాగర్ మండలం పెద్దపెండ్యాల గ్రామంలో రూ. 1కోటి 75లక్షలతో నిర్మనిచనున్న సిసి రోడ్డు మరియు సైడ్ డ్రైనేజీల నిర్మాణానికి శంకుస్థాపన అలాగే రూ. 20లక్షల రూపాయలతో గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ భవనాన్ని కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డితో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే పెద్దపెండ్యాల గ్రామం రాజకీయ చైతన్యం కలిగిన గ్రామం అని అన్నారు. రాజకీయాలకు అతీతంగా అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఐక్యతతో అభివృద్ధి సాధ్యమని తెలిపారు. పెద్దపెండ్యాల గ్రామానికి 15ఏళ్ల క్రితం నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు వేసిన బీటి రోడ్లే నేటికి ఉన్నాయని గత ప్రభుత్వం, పాలకులు గ్రామాల అభివృద్ధిని పట్టించుకోలేదని అన్నారు. నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన మీ అందరి ఋణం తీర్చుకునే విధంగా పని చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు నా దృష్టికి తీసుకువచ్చిన ప్రతీ పనిని పూర్తి చేస్తానని దానికి మీ అందరి సహాయ సహకారాలు అవసరమని కోరారు. ఇప్పటికే పెద్దపెండ్యాల గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు, త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. జనవరి 26నుండి సంక్షేమ పథకాల జాతర మొదలవనుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, రైతులకు రైతు భరోసా, రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించనున్నట్లు వెల్లడించారు. గత 10ఏళ్ళు బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఒక్క ఇల్లు ఇవ్వలేదని ఆరోపించారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఐనవోలు మల్లికార్జున స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి-వినయ రాణి దంపతులు





**హనుమకొండ, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పెళ్లి రోజు సందర్బంగా ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ అర్చకులు, ఈవో ఎమ్మెల్యే దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారికీ ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వినయ రాణి దంపతులకు స్వామి వారి ఆశీర్వచనలు అందజేశారు. అనంతరం ఆలయ ఈవో శాలువాతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**హనుమకొండ, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఐనవోలు మండల పరిధిలోని పంతిని గ్రామానికి మాజీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉప్పునూతల సమ్మయ్య గారు అనారోగ్యంతో బాధపడుతూ.. మృతి చెందగా.., ఈ విషయం తెలుసుకుని, వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఐనవోలు మండల కేంద్రము లోని ఎస్సీ కాలనీకి చెందిన రాజారపు మల్లేశం మృతిచెందగా.., సోమవారం ఆయన భౌతిక దేహాన్ని పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్ర పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు. **ఐనవోలు మండలంలో పరామర్శ...** ఐనవోలు మండల పరిధిలోని రాంనగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ & FSCS చైర్మన్ బోయినపల్లి లక్ష్మీ నరసింహారావు దశదిన కార్యక్రమంలోవర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## దివ్యాంగులతో కలసి వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి - వినయ రాణి దంపతులు

- మల్లికాంబ మనోవికాస కేంద్రానికి రూ. లక్ష ఆర్థిక సహాయాన్ని అందజేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ, జనవరి 19 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మాజీ ఉపముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి – వినయ రాణి దంపతులు మానసిక దివ్యాంగులతో కలసి వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులు నా కుటుంబ సభ్యులని వారి మధ్య ఈరోజు వివాహ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని మానసిక దివ్యాంగులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి అండగా నిలిచారు. కడియం ఫౌండేషన్ ద్వారా రూ. లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రతి పండగ, పుట్టినరోజులు, పెళ్లి రోజు వేడుకలను దివ్యాంగుల మధ్య జరుపుకోవడమే తనకు ఎంతో ఇష్టమని తెలిపారు. పెద్ద మొత్తంలో ఖర్చులు పెట్టి జల్సాలు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. సమాజంలో ఇలాంటి ఎంతో మంది దివ్యాంగులు ఉన్నారని, పుట్టినరోజులు పెళ్లిరోజులు గొప్ప పండుగలు జరుపుకునే వారు ఈలాంటి స్వచ్ఛంద సంస్థలకు ఆర్థిక సహాయం అందిస్తే నిర్వాహకులకు కాస్త ధైర్యం ఉంటుందని సూచించారు. కడియం ఫౌండేషన్ ద్వారా మా కుటుంబ సభ్యులందరూ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యంగులకు అందిస్తున్న సేవలు చాలా గొప్పవని అన్నారు. ఈ సందర్భంగా నిర్వాహలను ఎమ్మెల్యే అభినందించారు. చిన్నారులందరు భగవంతుడి ఆశీస్సులతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. చిన్నారులతో కలసి కేక్ కట్ చేసారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే కడియం దంపతులు స్వయంగా భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ మనవిగసకేంద్రం ఫౌండర్ రామలీల, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఛైర్మన్‌గా నేడు పదవీ భాధ్యతలు స్వీకరించిన గడ్డం విలాస్ రెడ్డి





**కరీంనగర్ టౌన్, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ గా గడ్డం విలాస్ రెడ్డి నేడు పదవీ భాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమములో అడిషనల్ కలెక్టర్ కె.లక్ష్మి కిరణ్ పదవీ బాధ్యతలు గడ్డం విలాస్ రెడ్డికి అప్పగించినారు. ఈ కార్యక్రమములో బ్యాంక్ కమిటీ సభ్యులు ముక్క భాస్కర్, బొమ్మరాతి సాయి కృష్ణ, సందీప్, మూల లక్ష్మి, విద్యాసాగర్, లక్ష్మణ్ రాజు, సమీయొద్దీన్, మంగి రవి, నాగుల సతీష్, మార్క రాజు మరియు పి. సి. సి కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బ్యాంక్ సీనియర్ సభ్యులు పురప్రముఖులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, హాజరయి గడ్డం విలాస్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

## విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**హనుమకొండ, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం బృందావన్ కాలనీ కి చెందిన పాలకుర్తి భాగ్యలక్ష్మి ఇంటి పైన బట్టలు ఆరేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ లైన్లు తగిలి గత సంవత్సరం మార్చిలో మరణించగా నేడు హనుమకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ శాఖ తరుపున వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాలకుర్తి భాగ్యలక్ష్మి భర్త మల్లయ్యకి ఎక్స్‌గ్రేషియా రూ. 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏ.డి కే.రాజు, లైన్ ఇన్స్పెక్టర్ మొగిలయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్ తో తదితరులు పాల్గొన్నారు.

## దుర్గయ్యకు నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 46వ డివిజన్ పరిధిలోని మడికొండ గ్రామానికి చెందిన పసునూరి దుర్గయ్య అనారోగ్యంతో మృతిచెందగా.., ఈ విషయం తెలుసుకొని, వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజ్ సోమవారం వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి ఆర్థిక సాయం చేసి ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను కలిసిన టీఎన్జీవో నాయకులు



**హనుమకొండ, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లాకు విచ్చేసిన ఎమ్ ఎల్ సి తీన్మార్ మల్లన్నను రాంనగర్ లో టీఎన్జీవో హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో టీఎన్జీవో నేతలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని తన దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని, ఉద్యోగులకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, గౌరవ అధ్యక్షులు శ్యాంసుందర్, కేంద్ర సంఘం నేతలు రాముననయక్ , లక్ష్మీ ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ ఖన్నా,రాజీవ్, అనూప్ తదితరులు పాల్గొన్నారు.

## పసుల రామ్మూర్తిని అరెస్టు చేయాలని స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకుల వినతి



**జవహర్ నగర్, జనవరి 20 (పిసీడబ్ల్యూ న్యూస్):** గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ పైన అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామ్మూర్తిని అరెస్ట్ చేయాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జవహర్ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సైదయ్య గారికి మెమొరండం సమర్పించి కోరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాప్రా మండల ఇన్చార్జి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గారిపైన అనవసరంగా ఇష్టానుసారంగా ఏది పడితే అది మాట్లాడితే చూస్తూ ఊరుకోబోమని అదేవిధంగా భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు సరికాదని అప్రజాస్వామికమైన మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. మందకృష్ణ మాదిగ గారిని ఏమైనా అంటే మాదిగలంతా పార్టీలకతీతంగా ఏకమై వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకునేంతవరకు పోరాడుతారని గుర్తు చేశారు.ఎస్సీ వర్గీకరణకు మద్దతునిచ్చే వారందరికీ ముఖ్యంగా బీసీల్లో ఉండబడే కవులు కళాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కొయ్యడ, వెంకటేష్ మాదిగ, కొమ్ము ఆనంద్ మాదిగ, సమన్వయం చేయగా ఈ కార్యక్రమంలో కాప్రా మండల కార్యదర్శి ఆనందాస్ ప్రకాష్, సీనియర్ నాయకులు బిర్రు యాకసామి, గండి నరసయ్య, కొమ్ము ఆనంద్, మొగిలిపాక పరశురామ్, పులిపాక తిరుపతి, గుర్రం లక్ష్మయ్య, గుర్రం కొమురయ్య, కడారి గణేష్, ఎర్రోళ్ల ఆశయ్య, బిర్రు ఎల్లస్వామి, కొమ్ము ఇలాకాంత్, తిప్పగల్ల శ్రీరాములు, బూడిది వెంకటేష్, కలకొల్ల రమేష్, నూనెపాక శ్రీనివాస్ మరియు కలకొల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియచేసిన వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాం హుస్సేన్, నేతలు



**హనుమకొండ, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ ప్రశాంత్ నగర్ లోని ఎమ్మెల్యే కడియం క్యాంపు కార్యాలయంలో వేలేరు మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కడియం శ్రీహరి–వినయ రాణి దంపతు లకు వేలేరు గ్రామ శాఖ అధ్యక్షులు కారం శ్రీనివాస్ రెడ్డి, షోడాషపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దయ్యాల స్వాములు, కమ్మరిపేట మాజీ సర్పంచ్ రాజమల్లయ్య, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ ఉప అధ్యక్షులు అక్కల ప్రశాంత్ పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సిపిఐ పార్టీ బాద్యతల నుండి బోసు తొలగింపు

### - సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తాత్కాలిక కార్యదర్శిగా భరత్ నియామకాన్ని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ వినోద్

**రాజమండ్రి, జనవరి-20, (పిసిడబ్ల్యూ న్యూస్):** గత సంవత్సర కాలంగా అనుసరించిన నిర్మాణ వ్యతిరేక వ్యక్తిగత పని విధానంతో పార్టీకి తీవ్ర నష్ట దాయకమైన పరిస్థితులు కల్పించిన నేపథ్యంలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న బోసు పై విచారణ జరిపి, పార్టీ బాధ్యతల నుండి తొలగించడం జరిగిందని పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ మరియు కేంద్ర కమిటీ సభ్యులు వినోద్ నేడొక పత్రిక ప్రకటనలో వెల్లడించారు. 2025, జనవరి-20, సోమవారం రోజున వినోద్ పంపిన పత్రిక ప్రకటనలో ఇకమీదట సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా భరత్ నియామకం జరిగిందని ప్రకటించారు. బోసు పట్ల పార్టీ శ్రేణుల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని దృష్టిలో పెట్టుకొని, బోసు పై పార్టీ తాత్కాలిక క్రమశిక్షణ చర్యలు మాత్రమే తీసుకున్నదని, ఇంకా పూర్తి స్థాయిలో చర్చించిన పిదపనే పార్టీ బాద్యతలు అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అప్పటిదాక ఎలాంటి పార్టీ వ్యతిరేక రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, లేనియెడల పార్టీ తీసుకునే తదుపరి క్రమశిక్షణ చర్యలకు బాద్యుడు కాగలరని బోసు కు సూచించామని వినోద్ తెలియజేశారు.

# రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్‌ని కలిసిన కాంగ్రెస్ నేత పసునూరి మనోహర్, నేతలు





**హనుమకొండ, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ లో రాష్ట్ర గ్రంధాలయ చైర్మన్ రియాజ్ వారి స్వగృహంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, కాంగ్రెస్ బీసీ సెల్ నాయకులు రాజారపు యాదగిరి, దళిత నాయకులు బట్టు సమోదర్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, కాంగ్రెస్ పార్టీ 63వ డివిజన్ నాయకులు మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పట్టణ ప్రజలు గ్రామ సభలను వినియోగించుకోవాలి



**పరకాల, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకాలు రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు పథకాల అమలుకు ప్రభుత్వం విధి విధానాలను రచించింది. గ్రామసభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఈనెల 21వ తేదీ నుండి 25వ తేదీ వరకు పరకాల పట్టణ పరిధిలోని 5, 6, 7, 8, 18, 19, 20 వార్డులకు ఈనెల 21న స్థానిక కొత్త మున్సిపల్ భవన్ ఆవరణలో నిర్వహించను నందున, పైన తెలిపిన వార్డుల ప్రజలు హాజరై లిస్టులో పేరు ఉన్నవారు, రానివారు హాజరు కావాల్సిందిగా కోరుతూ, ఇది నిరంతర ప్రక్రియ అని, సంబంధిత పత్రాలను జతపరుస్తూ మున్సిపల్ కార్యాలయంలో అందజేయాలని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మునిసిపల్ కమిషనర్ కె సుష్మ తెలిపారు.

# కార్మిక హక్కుల రక్షణకై పోరాడుదాం... కొత్త లేబర్ చట్టాల రద్దుకై ఉద్యమిద్దాం

- పాత పనివేళలను NTPC యాజమాన్యం కొనసాగించాలి
- TUCI తెలంగాణ రాష్ట్ర నాయకులు తోకల రమేష్



**గోదావరిఖని,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరిఖని కార్యాలయంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా TUCI పెద్దపెల్లి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి TUCI తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్ హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పోరాడి సాధించుకున్న హక్కులపై దాడిని కొనసాగిస్తున్నది 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి నిర్బంధంగా అమలకు పూనుకుంటున్నది. కార్పొరేట్ శక్తులకు అనుగుణంగా కార్మిక చట్టాలను రూపొందించి కార్మిక వర్గాన్ని బానిసలుగా తయారు చేసేందుకు కుటీల ప్రయత్నాలను కొనసాగిస్తున్నది. ఈ విధానాలను కార్మిక వర్గం ప్రకటించకపోతే పెను ప్రమాదం తప్పదు. కార్మిక వర్గం ఐక్యంగా లేబర్ చట్టాలను తిప్పికొట్టాల్సిన అవసరం ఉన్నది.NTPC యాజమాన్యం దొడ్డి దారిన నూతన కార్మిక చట్టాలను అమలు చేసేందుకు తెగ ఉత్సాహాన్ని చూపుతున్నది. కార్మికుల పని వేళలను మార్చాలని కాంట్రాక్టర్లకు నోటీసులు ఇచ్చింది. ఇది కార్మిక వర్గ హక్కులపై దాడిగానే చూడాలి. 8 గంటల పని విధానాన్ని రద్దు చేసే కుట్రలో భాగంగా పని వేళలు మార్చి 12 గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టే కుట్రలో భాగంగా ఎన్టిపిసి యాజమాన్యం నోటీసులు ఇచ్చింది. వెంటనే కాంట్రాక్టర్లకు ఇచ్చిన నోటీసులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. పాత పనివేళలో యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నాం లేనట్లయితే ప్రతిఘటన తప్పదని తెలియజేస్తున్నాం. లిఇంకా ఈ సమావేశంలో ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా TUC పెద్దపెల్లి జిల్లా నాయకులు ఆడెపు శంకర్, గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య, మారుతి రాములు, కలవల రాయమల్లు, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జగ్జీవన్ రావుల విగ్రహాల ఎదురుగా పాటల సిడి ఆవిష్కరణ



**జవహర్ నగర్, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** జవహర్ నగర్ మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా క్రాంతి కళాబృందం వెంకటాచారి జవహర్ నగర్ మాన్య శ్రీ మందకృష్ణ మాదిగ సాధించి పెట్టిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అదేవిధంగా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటాన్ని పాటగా రూపొందించడం జరిగింది ఈ పాట యొక్క సిడి ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ ఎంఎస్పి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కేశపాక రామచందర్ మాదిగ విచ్చేసి ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమం జవహర్ నగర్ అధ్యక్షులు కొయ్యడ, వెంకటేష్ మాదిగ, సమన్వయం చేయగా మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డేపల్లి శివకుమార్ మాదిగ, బచ్చలకూర స్వామి, గజ్జల రామచందర్, కాప్రా మండలం అధ్యక్షులు కొత్త నరేష్ మాదిగ, ఆనందాస్, ప్రకాష్, సీనియర్ కల్లేపల్లి సదానంద్, బిర్రు యాకస్వామి, గండి నరసయ్య, మొగిలిపాక పరశురామ్, దర్శనం యాదగిరి, నగునూరి యాదయ్య, రమేష్, శ్రీనివాస్, పరశురాములు, విజయ, శంకర్, గండి యాదగిరి, గుర్రం లక్ష్మయ్య, గుర్రం కొమురయ్య, రవీందర్, ఎం జె ఎఫ్ మహంకాళి బిక్షపతి మరియు తూటి శ్రీనివాస్ అదేవిధంగా ప్రజాసంఘాలు కళా సంఘాల నాయకులు హాజరయ్యారు. ఈ యొక్క పాటను అందించినందుకు గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ తరపున క్రాంతి కళాబృందం జవహర్ నగర్ గారికి అదేవిధంగా కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు.

# కామ్రేడ్ మహమ్మద్ ఆండాలికి కార్యకర్తల నివాళులు, సంస్మరణ సభ

**కాప్ర, జనవరి 20 (పిసీడబ్ల్యూ న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ మహమ్మద్ ఆండాలి సంస్మరణ సభ డాక్టర్ హెూమీ జే బాబా కమ్యూనిటీ హాల్ ఏఎస్ రావు నగర్ లో 20 1 2025 ఉదయం 11 గంటలకు జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు జే చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా పార్టీ కార్యదర్శి పి సత్యం మాట్లాడుతూ కామ్రేడ్ ఆండాలి గారు ఈసీఐఎల్ లో ఉద్యమ నిర్మాణంలో భాగస్వామ్యం కావటమే కాక స్థానికంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. పార్టీపట్ల, సమాజం పట్ల,ప్రజల పట్ల నిబద్ధతతో కృషి చేశారని అన్నారు. ఆ తర్వాత కాలంలో జన విజ్ఞాన వేదిక కార్యకలాపాలలో ముందు పీఠిన నిలిచి ప్రజల్లో శాస్త్ర విజ్ఞానం విస్తృతంగా తీసుకు వెళ్ళడం కోసం కృషి చేశారని చెప్పారు. కామ్రేడ్ ఆండాలి గారు తమ కుటుంబాన్ని కూడా పార్టీ ఆశయాలకు అనుగుణంగా పెంచారని చెప్పారు. వారికి పార్టీ తరఫున నివాళులర్పిస్తున్నామని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా ఈసీ నగర్ హౌసింగ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి ఎం జగ్గరాజు, డాక్టర్ బి.యన్.రెడ్డి, డాక్టర్ కోయా వెంకటేశ్వరరావు,మాణిక్యాలరావు, డాక్టర్ కొండారెడ్డి, ఏ కే దుర్గాచార్యులు, జన విజ్ఞాన వేదిక నాయకులు తదితరులు ప్రసంగించారు. అనంతరం హాజరైన సభ్యులందరూ పూలను వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ ఆండాలి అమర్ రహే అని నినాదాలు చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు జనవిజ్ఞాన వేదిక ప్రచురించిన నమ్మకాలు వాస్తవాలు అని పుస్తకాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీమన్నారాయణ, జగన్, సత్యం, యాదయ్య, గౌస్య, శోభ, శారద, వినోద, సంతోష్, గొడుగు యాదగిరిరావు, సిహెచ్ ప్రసాద్, సోమయాచారి, గుమ్మడి హరిప్రసాద్, బసవ పున్నయ్య, కెసిఆర్ దాస్, వెంకన్న, కర్రె మల్లేశం జె వి వి శ్రీనివాస్, డాక్టర్ బి.యన్.రెడ్డి, కోయ వెంకటేశ్వర రావు, పి రాజా, మహేంద్రం, అశోక్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రోడ్డు భద్రతా అవగాహన సదస్సు

- ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్
- ఆర్టీఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వాహన దారులకు విజ్ఞప్తి
- వాహన దారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించిన పడాల రాహుల్



**కరీంనగర్ టౌన్, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా నేడు కరీంనగర్ జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ లోని ఆర్టీవో కార్యాలయంలోని ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన సదస్సులో ముఖ్య అతిథి గా పాల్గొన్న తెలంగాణా రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ పడాల రాహుల్, ఈ సంధర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం జనవరి మాసంలో దేశ వ్యాప్తంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు, ఇందులో భాగంగా కరీంనగర్ ఆర్ టీ ఓ కార్యాలయంలో వాహన దారులకు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేసిన డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తిని ప్రభుత్వం తరపున అభినందించారు. ప్రభుత్వాలు అవగాహన కల్పిస్తాయి, ప్రమాదాలను నియంత్రించే చర్యలు చేపట్టగల్గుతారు కానీ అందరి కన్నా ఎక్కువ బాధ్యత వాహన దారుల పైనే ఉంటుందని అన్నారు,ఆర్టీఏ నియమ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవరించాలని కోరారు, కార్యక్రమం ముగింపులో పడాల రాహుల్ వాహన దారులతో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు.. ఈ కార్యక్రమంలో డిటిఒ శ్రీకాంత్ చక్రవర్తి, ఎంవీఐ రవి కుమార్ , ఎఎంవీఐ హరిత, ఆర్టీవో అధికారులు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని వేడుకున్న మైలారం రైతులు

- ఇకనైనా త్రిఆర్-డి8 కాలువను ఉపయోగంలోకి తీసుకురండి
- పంటలు ఎండిపోకుండా కాపాడండి



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి,జనవరి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలంలోని కూనవానిపల్లె నుండి మైలారం కి వేసినటువంటి సాగునీటి కాలువ త్రిఆర్-డి8 నిరూపయోగంగా మారింది, ఈ కాలువ ద్వార వచ్చే నీటిని నమ్ముకొని రైతులందరు ముఖ్యంగా మైలారం గ్రామ రైతులు వరి నాటు వేయటం జరిగింది, ఈ కాలువ మట్టి కూడుకుపోయి, మొత్తం చెట్లు పెరిగి నీటి ప్రవాహం నిలిచిపోయిన పరిస్థితి వుంది...ఇది ఇలాగే కొనసాగుతే రైతుల పంటలు ఎండిపోయి పెట్టిన పెట్టుబడి కూడ నష్టపోయే పరిస్థితి ఉంది. వెంటనే స్థానిక సమస్య మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకుని సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే కాలువను ఉపయోగంలోకి తీసుకువచ్చి రైతులను ఆదుకోవాలని బిజెపి మానకొండూరు నియోజవర్గ అసెంబ్లీ కన్వీనర్ ముత్యాల జగన్ రెడ్డి రైతులతో కలిసి వేడుకుంటున్నారు.

# ఆకునూరులో పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ



**కరీంనగర్ జిల్లా ప్రతినిథి, జనవరి 20(పీసీడబ్ల్యూ న్యూస్):** సైదాపూర్ మండలంలోని ఆకునూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. పాఠశాల సమయం తర్వాత సోమవారం ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి ఉపాధ్యాయులు గూడూరి రవీందర్ రెడ్డి, బైరి సుధాకర్, హన్మండ్ల భాస్కర్ లు ఆకునూరు వెంకటేశ్వర పల్లి లోని 10వ తరగతి విద్యార్థుల ఇంటింటా తిరిగారు. విద్యార్థులు ఇంటి వద్ద ఎలా చదువుతున్నారని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. టీవీలకు సెల్ ఫోన్లకు విద్యార్థులను దూరంగా ఉంచాలని తల్లిదండ్రులకు సూచించారు. ప్రధానోపాధ్యాయులు బొట్ల రామస్వామి మాట్లాడుతూ డిసెంబర్ మాసం నుండి ప్రతిరోజు ఉదయం వేకప్ కాల్స్ చేస్తున్నామని అన్నారు. జనవరి 4న 10వ తరగతి విద్యార్థుల ఇంటింట తిరిగామని విద్యార్థుల ఇంటి వద్ద తిరగడం ఇది రెండవసారి అని అన్నారు. జిల్లా విద్యాధికారి జనార్దన్ రావు ఆదేశాలతో జనవరి 20 నుండి 10వ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం ప్రత్యేకత తరగతులు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రత్యేక తరగతులకు విద్యార్థులు హాజరుకావాలని అందుకు తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు.

# పురుగుమందు సేవించి యువకుడు మృతి



**మొగుళ్లపల్లి, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండలంలో ఒక యువకుడు తాను ప్రేమించిన అమ్మాయితో వివాహం జరగడంలో జాప్యం జరుగుతుందని. తీవ్ర మనోవేదనకు గురియై యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మొగుళ్లపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఎస్సై బొరగల అశోక్ అందించిన సమాచారం మేరకు మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన మృతుడు. సంఘ భరత్ కుమార్ (20) ఒక యువతిని ప్రేమించానని తనతోనే వివాహం జరిపించాలని తన తండ్రి సంఘ కుమారస్వామికి తెలియజేయగా. స్పందించిన తండ్రి. తల్లి చనిపోయి సంవత్సరీకము పూర్తయిన తర్వాత నీవు ప్రేమించిన అమ్మాయితో వివాహంకు సంబంధించి మాట్లాడుకుందామని ( మృతుడు ) కొడుకుకు తెలియజేశాడు. పెళ్లి విషయంలో జాప్యం జరుగుతుందని. గత మూడు రోజుల క్రితం. తన ప్రేమ విషయం పట్టించుకోవడంలేదని మృతుడు భరత్ కుమార్ ఇంట్లోని టీవీ తోపాటుగా. కిటికీ అద్దాలను పగలగొట్టడం చేయగా. తండ్రి కుమారస్వామి. కొడుకును సముదాయించాడు. ప్రేమ విషయంపై తరచుగా బాధపడుతూ క్షణికావేశంలో. ఆదివారం రాత్రి 7:30 గంటల సమయంలో తన ఇంటి నుండి వ్యవసాయ బావి వద్దకు వెళ్లి పురుగుల మందు తాగి విషయం తెలియజేయగా. హుటా హుటిన చికిత్స నిమిత్తం వరంగల్ లోని ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 11:18 కి చనిపోయాడని వైద్యులు నిర్ధారించగా. తండ్రి సంఘ కుమారస్వామి ఫిర్యాదు మేరకు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి అశోక్ తెలిపారు.

# డీసీసీబీ మహాజన సభలో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు

**హనుమకొండ, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా సహకార ఆంధ్ర బ్యాంకు ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ రవీందర్ రావు అధ్యక్షతన మహాజన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్యాంకు పరిపాలన నివేదిక, ఆర్థిక సంవత్సరము 2024-25 నకు జారీ చేయబడిన ఆడిట్ సర్టిఫికెట్, బ్యాంకు యొక్క జమ, ఖర్చు, లాభనష్టాలు మరియు ఆస్తులు అప్పుల మహాజన సభ ముందు ప్రవేశపెట్టడం జరిగిందనీ ఈ బ్యాంకు తన 32 శాఖల ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘముల,చేనేత సహకార సంఘల మరియు ఇతర సహకార సంఘాలలోని సభ్యులకు బ్యాంకు ఖాతాదారులకు ఉచితమైన బ్యాంకులు సేవలు అందిస్తున్నామని, కేవలం వ్యవసాయ రుణములె కాక ఇతర వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకంగా రుణ సేవలు అందిస్తున్నామనీ, డిపాజిట్ల మీద ఇతర బ్యాంకుల కన్నా అత్యధిక వడ్డీలు చెల్లిస్తున్నామని తెలియజేశారు. అందరి సహకారంతో ఈ బ్యాంక్ టర్నోవర్ రూ. 893 కోట్ల నుండి 2000 కోట్ల టర్నోవర్ మైలురాయి దాటిందని తెలుపుటకు సంతోషంగా ఉందని ,ఈ సందర్భంగా మాకు సహాయ సహకారాలు అందజేసిన ప్రతి ఒక్కరికీ మన బ్యాంక్



తరఫున కృతజ్ఞతలు అభినందనలు తెలుపుతున్నానన్నారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,బ్యాంక్ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, డైరెక్టర్లు సంపెల్లి నర్సింగరావు, కంది శ్రీనివాస్ రెడ్డి, కేసిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కక్కిరాల హరిప్రసాద్, చెట్టుపల్లి మురళీధర్, గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, దొంగల రమేష్, నాయిని రంజిత్, మాడుగుల రమేష్, ఎర్రబెల్లి గోపాలరావు, పోలిపాక శ్రీనివాస్, కే నరేందర్, ఎలుగం రవి రాజా, సంజీవరెడ్డి, డీజీఎం అశోక్,నాబార్డ్ డీడీ ఏం చంద్ర శేఖర్, మార్క్ ఫెడ్ చైర్మన్ రంగా రావు,డిసిఓలు కోదండరాం, వెంకటేశ్వర రావు,రాజేందర్ రెడ్డి, వాల్య నాయక్, సర్దార్ సింగ్,నాగమణి,అగ్రికల్చర్ జేడి విజ్ఞాన్, విజయ్ భాస్కర్,సురేష్ కుమార్, ఫిషరీస్ ఎడిలు హరీష్,రాజు



డీజీఎం అశోక్, నాబార్డ్ చంద్ర శేఖర్, ఏజిఏంలు,కృష్ణ మోహన్,మధు, రాజు,గంప స్రవంతి ,గొట్టం స్రవంతి ఉమ్మడి జిల్లా పాక్స్ చైర్మన్లు,ఉద్యోగస్తుల పాల్గొన్నారు.

---

# పండితా రాజ్యః... పరమ శుంటః..

**• విద్యా వ్యవస్థలో నేటి తరం పండితులు వ్యర్థం.. • మండలంలో ప్రభుత్వ పాఠశాలల పనితీరు అగమ్య గోచరం ..! • ఉపాధ్యాయులు సమయానికి రారు.. ! • బడి టైము ముగియక ముందే ఇంటికి పయనం..!**

**• విద్యార్థులు,తల్లిదండ్రులు ఆరోపణల వెల్లువ..**

**బయ్యారం,జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** పండితా రాజ్యః పరమ సుంటః అనే నానుడి మహానుభావులు ఊరకనే పెట్టలేదు అనేది నిజం అన్నట్లు చేయబోతున్నారుబయ్యారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని అధ్యాపకులు. అడిగే వారు లేక, పర్యవేక్షణ చేసే అధికారులు రాక, కొంత మంది ఉపాధ్యాయులు వారు వచ్చిందే లెక్క. వారు వెళ్ళిందే సమయం అన్నట్లు వ్యవహరిస్తున్న తీరు మండలంలోని వివిధ పాఠశాలల్లో ప్రత్యక్షంగా కనపడుతుంది. దీనితో గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువులు చెప్పవలసి సమయం



ఉన్నా,సమయ పాలన కొరవడి,వారి చదువు లు అందని ద్రాక్ష లా మారాయని, అందుకే గ్రామస్తులు పిల్లలను ప్రయివేటు పాఠశాలలకు పంపిస్తున్నారని,ఆయా గ్రామాల విద్యార్థుల తల్లి, తండ్రులు ఆరోపిస్తున్నారు. విషయంలోకి వెళ్తే మండలంలోని చెరువు ముందు కొత్తగూడెం పంచాయతీ పరిధిలో ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలోకీ ఉపాధ్యాయులు రోజు ఉదయం గంట ఆలస్యంగా హాజరవుతూ, సాయంత్రం (సమయం కంటే ముందు)4:00 గంటలకే బడిలోని పిల్లలను రోజు ఇంటికి పంపిస్తూ కాలం వెళ్ల దీస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. **స్తానికుడు (కొత్తగూడెం పంచాయతీ )పూనెం ఆదిరాజు:** కొత్తగూడెం గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు రోజు ఉదయం 9 గంటలకు రావాల్సి ఉండగా



గంట లేటుగా వస్తున్నారు. అర గంట ముందుగా ఇంటికి వెళు తున్నారని వారు సమయం పాలన పాటించడం లేదని ఇలా అయితే రేపటి గ్రామ స్వరాజ్యాన్ని కాపాడే నేటి విద్యార్థులు రేపటి రోజున ఏమి నేర్పుతారని అన్నారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత నిర్మాతలుగా ఏ విధంగా దేశ నిర్మాణంలో భాగస్వామ్యం అవుతారని ప్రశ్నించారు.దీనిపై మండల విద్యాశాఖ అధికారి, దేవేంద్ర చారిని వివరణ కోరగా ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులు ఉదయము 9 గంటలకు పాఠశాలకు హాజరై సాయంత్రం 4.15 నిమిషాల వరకు బడిలో విధులు నిర్వహించాలని అన్నారు. కానీ విధి నిర్వహణలో ఒక గంట ఆలస్యంగా రావడం పావుగంటకు ముందే పోవటం ఏమిటని ప్రశ్నిస్తే సమాధానం శూన్యం.

---

# సుప్రీం కోర్టు తీర్పులో భాగంగా తక్షణమే రిజర్వేషన్లను అమలు చేయాలి

**• అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి**

**• సిపిఐ (ఎం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి అశోక్ డిమాండ్**

**బయ్యారం,జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** అధికార మార్పిడి జరిగిన నాటి నుండి నేటి వరకు భారత దేశంలో అనేక వర్గాలు అభివృద్ధికి నోచుకోలేదనీ, విద్య,ఉపాధికి దూరంగా వెనుక బాటుకు గురవుతున్నాయని పోరాటాలు జ్వలిస్తూనే వున్నాయి.ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ తదితర వెనుక బడిన సెక్షన్లు రిజర్వేషన్లను పొందడంలో గుర్రై వారి మధ్యలో అంతర్గత పోరాటాన్ని సృష్టించాయని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోక్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నిర్మించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలైన 10 సంవత్సరాల్లో సామాజిక, ఆర్థిక వ్యత్యాసాలు అంతరిస్తే రిజర్వేషన్ల అమలు అవసరం లేదన్నాడు. కానీ ఈ దేశంలో మనువాద, బ్రహ్మనిజం వేళ్లూనుకుని వుండడంతో అంతరాలు అంతరించక పోగా రోజు,రోజుకు పెరిగి పోతున్నాయి.కుల,మత వివక్షతలు తొలగిపోలేదు. ఆర్థిక అంతరాలు అంతరించి పోలేదనీ, దీనితో రిజర్వేషన్ల కొనసాగింపు అనివార్యమైంది. వర్గీకరణ పోరాటం కూడా అనివార్యంగా ముందు కొచ్చింది. ఈ వర్గీకరణ ఉద్యమానికి సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పూర్తిగా బలపరుస్తోందని, సామాజిక న్యాయమే లక్ష్యంగా జరిగిన ప్రతి పోరాటంలో సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ భాగస్వామి అయ్యిందని, అనేక నిర్బంధాలకు, అరెస్టులకు సైతం వెనుకడుగు వేయకుండా పోరాడిందని, అట్టడుగు వర్గాల మధ్యన ఘర్షణ వాతావరణాన్ని నిర్మూలించేం దుకు రిజర్వేషన్లలో వర్గీకరణ జరగాలని ఉద్యమించిందని తెలిపారు. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) తేది. 07-07-1994 న, ఏర్పడిన నాటి నుండి నేటి వరకు మద్దతు తెలిపి, వారితో భుజం కలిపి పోరాటాలలో భాగస్వామ్యం అయ్యామని అన్నారు. వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కేంద్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. నేడు ఈ రిజర్వేషన్ల అమలును అడ్డుకునేందుకు జరుగుతున్న వివిధ ప్రయత్నాలను సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ ఖండిస్తున్నదని,రాజ్యాంగ స్ఫూర్తిలో భాగంగా సమానత్వమే ప్రాతిపదికగా ఈ రిజర్వేషన్లను అట్టడుగు ప్రజలందరికీ అమలు అయ్యేంత వరకు సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ పోరాడుతుం దని,పలు రాష్ట్రాలలో అధికారంలో వున్న బిజెపి, కాంగ్రెస్ తదితర పార్టీలు కూడా తక్షణమే రిజర్వేషన్లలో వర్గీకరణను అమలు చేయాలని, సామాజిక న్యాయాన్ని చేకూర్చాలని సిపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తోందని తెలిపారు.

---

## ఖోఖో ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత స్త్రీ, పురుష జట్టుకు శుభాకాంక్షలు

- ఫిజికల్ డైరెక్టర్ ఏ.రాంబాబు



**హైదరాబాద్/మహబూబాబాద్/బయ్యారం,జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** బయ్యారం మండలానికి చెందిన జాతీయ స్థాయి ఖో-ఖో ప్లేయర్ ఫిజికల్ డైరెక్టర్ ఏ.రాంబాబు దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఖో- ఖో ప్రపంచ కప్ విజేతగా నిలిచిన స్త్రీ, పురుష భారత జట్టు గెలవడం పట్ల ఆనందం వ్యక్తం చెసి, గెలుపొందిన జట్టు కు తన శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీలో జరిగిన తొలి ఖో-ఖో ప్రపంచ కప్ 2025 మహిళ ఫైనల్లో భారత్ 78-40 నేపాల్ ను ఓడించింది . అదే విధంగా పురుషుల జట్టు 54-36 తో నేపాల్ పై టీమ్ ఇండియా గెలవడం జరిగింది.23 దేశాలు పాల్గొన్న ఈ టోర్నీలో భారత్ మహిళా జట్టు, పురుషుల జట్టు ఒక మ్యాచ్ కూడా ఓడిపోకుండ ప్రపంచ కప్ గెలవడం గర్వంగా ఉందని వారు తెలిపారు. సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ క్రీడ వ్యవస్థలో భారతం వర్ధమాన దేశాలతో పోటీపడుతూ ప్రపంచ దేశాలకు క్రీడా స్ఫూర్తితో పాటు దేశ ఔన్నత్యాన్ని ,(వర్తమాన) రేపటి పౌరులకు దిశా నిర్దేశంగా రాష్ట్రం, రాజ్యం క్రీడా స్ఫూర్తితో భారత ఖండం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## గ్రామ గ్రామాన క్యాలెండర్ ఆవిష్కరణ

**- మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్**

**రూపొందించిన కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్**



**టేకుమట్ల జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వెలిశాల.రామకృష్ణ పూర్(V).గర్మిళ్ళపల్లి.ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు బండి లింగస్వామి.ఎంబాడి రాయమల్లు.నల్లబెల్లి విజేందర్. ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయగ.పార్టీ నాయకులతో కలిసి సతీష్ గౌడ్ ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు గుర్తు చేస్తూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ని తీసుకోవాలని విషయంతో పార్టీ తరపున రూపొందించినట్లు ఆయన తెలిపారు.ప్రతి ఇంటికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రతి ఇంట్లో కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఉండేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో.బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపల్లి వీరేశం. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.వివర్ సెల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు సంపత్,మండల ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య.మండల ప్రధాన కార్యదర్శులు బండి రవీందర్.ఎడ్ల రమేష్.మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.కిసాన్ సెల్ అధ్యక్షుడు బొడ్డు తిరుపతి,జిల్లా నాయకులు దొంతుల శ్రీనివాస్.టేకుమట్ల టౌన్ అధ్యక్షుడు పెరుమాండ్ల క్రాంతి.మండల నాయకులు స్వామి రావ్.కొండేటి పోషాలు,నారాయణ రావు,కమ్రోద్దీన్,దాసారపు సతీష్,ఎడ్ల చేరాలు,ఎంబాడి రవి,అందె ఓదెలు,కుబ్బం రమేష్,నల్లబెల్లి మొండయ్య.కాసూరి శంకర్,దాసారపు రమేష్,దాసారపు భాస్కర్.బండి రామకృష్ణ యువజన కాంగ్రెస్ నాయకులు నరేందర్,మహేందర్, శ్రీకాంత్,గోపాల్,గ్రామ ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

---

# సిపిఎం తెలంగాణ రాష్ట్ర 4వ మహా సభలను జయప్రదం చేయండి

**• సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అశోక్**




**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. సోమవారం రోజు సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం నాలుగో రాష్ట్ర మహాసభలు పోస్టర్ల ఆవిష్కరించారు. అనంతరం బొల్లం అశోక్ మాట్లాడుతూ, దేశంలో బిజెపి రాజకీయ స్వార్థం అధికార దాహం కోసం దేశ ప్రజలను ముఖ్యంగా యువతను మతం మత్తులో ముంచుతూ అధికారం చేపడుతూ ప్రజలను గత 11 సంవత్సరాలు గా దేశంలో స్వార్థ రాజకీయాలు చేస్తుంది దీనివల్ల ప్రజలకు ఎలాంటి లాభం లేకుండా పోతుందని దేశంలో ఇల్లు లేకుండా కనీసం పూట గడవని పరిస్థితిలో ప్రజలు జీవిస్తున్నారు అని పట్టించుకోకుండా ప్రధానమంత్రి కేవలం అధికారం కోసమే తహ తహ లాడుతున్నారని దీనికి ఉదాహరణగా బిజెపి మతోన్మాద మణిపూర్ ఘటన చెప్పుకోవచ్చని చెప్పారు. ఇటువంటి వాటిని మనం తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది కాబట్టి రాబోయే కాలంలో బిజెపికి మతోన్మాద రాజకీయానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ రాష్ట్ర మహాసభలలో చర్చించుకుని ప్రజా శ్రేయస్సు కోసం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ తోరూర్ మండల కార్యదర్శి ఎండి యాకోబ్, మండల కమిటీ సభ్యులు మార్క సాంబయ్య, దొనక దుర్గయ్య, బోర స్వామి, వెంకట్ రెడ్డి, నాగరాజు వెంకన్న శ్రీను, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వే పారదర్శకంగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ...



**రామడుగు, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కోసం లబ్ధిదారుల ఎంపిక సర్వే పారదర్శకంగా చేపట్టాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, గోపాల్ రావు పేట గ్రామ శివారులో జరిగిన క్షేత్రస్థాయి సర్వేను కలెక్టర్ పమేలా సత్పతి అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా పకడ్బందీగా సర్వే వివరాలు నమోదు చేయాలన్నారు. రేషన్ కార్డుల జారీకి సంబంధించి కుటుంబ ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.రైతుభరోసా కింద కేవలం సాగు భూముల వివరాలనే నమోదు చేయాలన్నారు.నిర్మాణాలు ఉన్న స్థలాలు, కోళ్ల ఫామ్, రైస్ మిల్లులు లాంటి పరిశ్రమలు ఉన్న స్థలాల వివరాలు నమోదు చేయొద్దని వివరించారు.ఇందిరా ఆత్మీయ భరోసా పథకం కోసం 2023-24లో కనీసం 20 రోజులు ఉపాధి పని చేసిన భూమి లేని కూలీలనే ఎంపిక చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల కోసం అత్యంత నిరుపేదలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, చొప్పదండి ఏడిఏ ప్రియదర్శిని, తహసీల్దార్ రామలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, ఏవో త్రివేదిక తదితరులు ఉన్నారు.

# ఇక్కడ ఏది పెరిగిన అద్భుతమే...

**● అందరి దృష్టి ఈ చెట్టు పైనే. ● జాతీయ రహదారి పక్కనే అద్భుతంగా పెరిగి కనువిందు చేస్తున్న సీతమ్మ జడ పూలచెట్టు**





**తొర్రూరు ప్రతినిధి, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మాయ లేదు మంత్రం లేదు కనికట్టు అసలే కాదు అందరినీ కనువిందు చేస్తుంది సీతమ్మ జడ పూల చెట్టు. ఒక సీత జడ మొక్క యాదృచ్ఛికముగా పెరుగుతూ వచ్చింది . దానిని పెట్టడం జరగలేదు.అది కూడా దాదాపుగా 10 ఫీట్లు అనగా 120 ఇంచులు అసాధారణమైన రీతిలో పెరుగుతూ వచ్చి పుష్పించినది.ఆ సీత జడ చెట్టుకు ఎలాంటి మందు ఎరువు కూడా వేయలేదు.ఈ చెట్టు వయసు నేటికి సంవత్సరం పూర్తి చేసుకుంది. గత సంవత్సరం ఇదే రోజు ఇదే నెల చిన్న వేప మొక్కను నాటడం జరిగింది. వేపచెట్టు పక్కనే మొలకెత్తుతూ వచ్చింది ఈ సీతమ్మ జడ పూల చెట్టు. రోజు నీళ్లు పోయడం మాత్రం జరిగింది . మరో అద్భుతం ఏమిటంటే ఇదే స్థానంలో గత సంవత్సరం వేపచెట్టు పక్కనేగతంలో కూడా ఒక పజ్జొన్న మొక్క అలాగే పెరుగుతూ వచ్చింది . గత సంవత్సరము రోడ్డు వెడల్పు కార్యక్రమంలో ఆ వేపచెట్టు పోతే మళ్ళీ వేప చెట్టు పెట్టడం జరిగింది.అప్పుడు పజ్జొన్నమొక్క, ఇప్పుడు సీత జడ మొక్క ఇలా పెరిగి చూపరులను ఆశ్చర్య చెకితులను చేస్తుంది. ఇది ఎక్కడో మారుమూల ప్రాంతం అనుకుంటే పొరపాటు వరంగల్, ఖమ్మం జాతీయ రహదారిలో గల తొర్రూరు పట్టణంలోని వెంకటరమణ మెడికల్ షాప్ ఎదురుగా అందరికీ కనిపిస్తున్న దృశ్యం. ఎంతో పేరుగాంచిన పుణ్య పురుషుడు ఇతను అతని పేరు తెలియని వారు ఉండరు. అతనే దారం కుమారస్వామి.దారం కుమారస్వామి పర్యావరణ ప్రేమికులు మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పట్టణానికి చెందిన వి ఆర్ ఎం ఎస్ వాలంటరీ సర్వీస్ అధ్యక్షులు, శ్రీ గోపాల గోవర్ధన గో సంరక్షణ చాలా అధ్యక్షుడు కూడా గోవుల పై అతను చూపే ప్రేమ వెలకట్టలేనిది. గోశాలలోనికి ఇతను వెళితే గోవులన్నీ అతని వద్దకు వచ్చి చేరగానే ఆప్యాయంగా వాటన్నిటినీ పలకరిస్తూ ఉంటాడు. గో సంరక్షకుడి సెల్ నెంబర్ 9440626705.వృక్షో రక్షతి రక్షితః.

# పిల్లల భద్రతే మాకు ముఖ్యం రోడ్డు ప్రమాద నివారణలో అందరూ భాగస్వాములు కావాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్





**జగిత్యాల, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పిల్లల భద్రతే మాకు ముఖ్యం రోడ్డు ప్రమాద నివారణ లో అందరూ భాగస్వాములు కావాలి స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తామని జిల్లా ఎస్పీ అశోక్ అన్నారు. విద్యాసంస్థల ప్రతి వాహనానికి తప్పనిసరిగా రోడ్ ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ వారి చే జారిచేయబడిన ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలని ఎస్పీ అన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల లో బాగంగా జిల్లా వ్యాప్తంగా ఉన్న స్కూల్ వాహనాల ఫిట్‌నెస్,స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై డ్రైవర్లకు ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పి అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా లో రోడ్డు ప్రమాదల నివారనే లక్ష్యంగా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నరు. చాలా వరకు జరిగిన రోడ్డు ప్రమాదాలలో అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. బస్ కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమతమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సంధర్బంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లా లో నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పలు స్కూల్ వాహనాల యొక్క ఫిట్నెస్ సర్టిఫికెట్లు, ప్రమాణాలు పాటిస్తున్నారు లేదా అని స్వయంగా పరిశీలించి పాటించని వాహనాలపై తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చంధర్, DTO శ్రీనివాస్, RI వేణు, ఎస్సైలు సుధాకర్, మల్లేశం, గీత, రవాణా శాఖ అధికారులు, స్కూల్ వ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీధర్ రావు,పోలీస్ సిబ్బంది , స్కూల్ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.

# గుజిలితండా వద్ద బస్సు ఆపాలని డిఎంకు వినతి



**మహబూబాబాద్, జనవరి 20(పిసిడబ్లూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండలం కొత్తూరు (సి )శివారు గుజిలితండా దగ్గర ఆర్టిసి బస్సు అగే విధంగా చూడాలని మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ కు సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు.కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిప్పరపల్లి మల్సూరు వినతి పత్రం సమర్పించడంతో తక్షణమే డిఎం స్పందించి గుజిలితండా వద్ద రిక్వెస్ట్ బస్టాప్ బోర్డు ఏర్పాటు చేసి.బస్సులు అగే విధంగా చూస్తానని డిఎం వారికి తెలిపారు. అదే విధంగా కొత్తూరు వయా తాళ్ళసంకీస శివారు భుక్యా తండా నుండి సీరోలు మండల కేంద్రము మీదుగా ఖమ్మం కు ఉదయం సాయంత్రం బస్సు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని మలిశెట్టి వేణు డిఎం ను కోరడంతో సానుకూలంగా స్పందించిందిన ఆయన నూతన బస్సులు మహబూబాబాద్ డిపోకు రాగానే ఏర్పాటు చేస్తానని వారికి హామీ ఇచ్చారు..

# ఏజెన్సీ ప్రాంతంలో 'గౌడు'లకు న్యాయం చేస్తాం

**● అన్ని సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తా..: ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**బయ్యారం, జనవరి 20 (పీసీడబ్ల్యు న్యూస్):** ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న గౌడు కులస్తులకు గతంలో ప్రభుత్వ పథకాలు (రాజ్యాంగ హక్కులు) లభించక తీవ్ర వివక్షతలకు గురయ్యారని, వారికి న్యాయం చేస్తామని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం పరిధిలో ఉన్న సంక్షేమ పథకాలను ఏజెన్సీ ప్రాంతంలో గౌడులకు సైతం వర్తింప చేసేందుకు మైదాన ప్రాంత గౌడ్లకు వర్తిస్తున్న అన్ని పథకాలను అమలు చేసేందుకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. బయ్యారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాల గౌడు పరిరక్షణ సమ్మేళనంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గతంలో ఏజెన్సీ ప్రాంతంలో గీత కార్మికులకు సొసైటీలు ఉండేవని,అవి కొన్ని కారణాలవలన రద్దు చేశారని, బిసి సామాజిక వర్గాల్లో అన్ని కులాలకు సొసైటీలు ఉండగా కేవలం గౌడ్ కులస్తులకు మాత్రమే సొసైటీలు లేకపోవడం సరైనది కాదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఏజెన్సీ ప్రాంతాల గౌడులు ఎదుర్కొంటున్న సమస్యలు తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతాల గౌడు పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు గుండ్ల నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ గత 5 దశాబ్దాలుగా ఏజెన్సీ ప్రాంతంలో గౌడలకు తీవ్ర కష్ట,నష్టాలు ఎదురయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులతో పాటు సహజీవనం చేస్తున్న గౌడులకు ఎస్టీ హోదా రాజ్యాంగం కల్పించినప్పటికీ, క్షేత్ర స్థాయిలో అధికారులు ఎస్టీ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల లో నివసిస్తున్న గౌడులకు ఎస్టీ హోదా కల్పించడంతో పాటు అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర నాయకులు నారాటి వెంకన్న, కొత్త వేంకటేశ్వర్లు, ఉమ్మగాని సత్యం,మంద రాజన్న,బసవ వెంకటేశ్వర్లు ప్రసంగించారు.ఈ సమ్మేళనానికి భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాల వివిధ మండలాల నుంచి సంఘ నాయకులు పాల్గొని సందేశం ఇచ్చారు. బత్తిని రామ్మూర్తి,కత్తి రమేష్, మెరుగు వెంకన్న,గండు వెంకన్న, జలగం యాకయ్య,పగడాల శ్రీను, మండ రవి,బసవ శ్రీను,మండ నర్సయ్య కందాల వీరన్న, కందునూరి నర్సయ్య, యరసంగి వీరవెంకులు, ఆకుల శ్రీను, బసవ వెంకన్న, పొన్నం భాస్కర్,బొలగాని పరదేశి, కారింగుల శ్రీను, కొత్త వినయ్ బాబు, మాడెం సారయ్య,గండు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మహా ప్రదర్శనకు బీసీలుగా మద్దతిద్దాం: బీసీ నేత దరువు అంజన్న

**● వెయ్యి గొంతులు లక్ష డప్పుల మహా ప్రదర్శన ర్యాలీని విజయవంతం చెయ్యాలి**



**జగిత్యాల, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జగిత్యాల కేంద్రంలోని చింతకుంట మాదిగ సంఘ భవన్ పాత్రికేల సమావేశం నిర్వహించారు ముఖ్య అతిథిగా బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న హాజరై మాట్లాడుతూ దేశ మూలవాసులైన మాదిగలు వెనుకబడ్డ మాట వాస్తవమని, వారి బతుకుల్లో వెలుగులు నింపాలన్న ఆశయంతో 1994 లో ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మొదలైన దండోరా ఉద్యమం నేటికీ 30 సంవత్సరాలు పూర్తి కావస్తున్నదని, ఇప్పటివరకు వేసిన అన్ని కమిషన్లు ఎస్సీ ఎ బి సి డి వర్గీకరణ జరగవలసిందే అని చెప్పినప్పటికీ, సుప్రీంకోర్టు సైతం ఆగస్టు ఒకటో తారీఖున ఎస్సీ వర్గీకరణ జరగవలసిందని చెప్పినప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ఇప్పటికీ అమలు చేయాలేదని అందుకే ఫిబ్రవరి ఏడవ తారీఖున హైదరాబాద్ మహానగరంలో మందకృష్ణ మాదిగ జరపతల పెట్టిన లక్ష డప్పులు వేల గొంతుల మహాప్రదర్శనకు బీసీలుగా తరలిరావాలని బీసీ కవులు కళాకారులు మేధావుల ఐక్యవేదిక కన్వీనర్ దరువు అంజన్న పిలుపునిచ్చారు. ఉద్యమకారులు, కవి మోహన్ బైరాగి మాట్లాడుతూ ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ ప్రజాస్వామికమైన డిమాండ్ అని దానిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ మహా ప్రదర్శనకు ఎస్టీ,బీసీలు, ఓసీలు సైతం మద్దతు ఇవ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు అలాగే ఈనెల 24న మంద కృష్ణమాదిగ జగిత్యాల వస్తున్న సందర్భంగా బీసీ మేధావులు కళాకారులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్,జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్,బొనగిరి కిషన్,సీనియర్ నాయకులు బాలే శంకర్, రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బి.సి యువజన సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తిరుపురం రాంచందర్, బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షురాలు బండపెల్లి మల్లీశ్వరి, బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు రాపర్తి రవి, యూత్ కో–ఆర్డినేటర్ హృషికేష్, ఎమ్మార్పీఎస్ ప్రచార కార్యదర్శి కొల్లూరి సురేందర్ నియోజకవర్గ ఇన్చార్జి నక్క సతీష్ కో ఇన్చార్జి పొందేటి సునీల్ పట్టణ అధ్యక్షులు బొల్లరపు దివాకర్ రూరల్ మండల అధ్యక్షులు దాసరి సతీష్ ,అర్బన్ మండల అధ్యక్షులు బాపురపు గంగారాం, గౌరవ అధ్యక్షులు, సంగేపు ముత్తు ,తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖను మరింత ప్రజలకు చేరువ చేయడానికే గ్రీవెన్స్ డే: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**జగిత్యాల, జనవరి 20(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజల సౌకర్యార్థం ప్రజలకు మరింత చేరువ కావడానికి నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.



# ఇసుక దందా ఆపేదెప్పుడు..?

**● టేకుమట్ల, చిట్యాల మండలాలలోవిచ్చలవిడిగా ఇసుక దందా.. ● పట్టించుకోని అధికారులు.. ● సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



**టేకుమట్ల జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**చిట్యాల మండలాల్లో సహజన వనరుల దోపిడీ ఆగేనా? అని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేకుమట్ల మండలం కలికోటపల్లి శివారు మానేరు నుండి అదేవిధంగా చిట్యాల మండలం కల్వపల్లి మానేరు నుండి నిరంతరం రాత్రనక పగలనక ఇసుక దోపిడీ జరుగుతుందని గత ప్రభుత్వంలో లారీల ద్వారా అక్రమ ఇసుక రవాణా జరిగేదని ప్రస్తుత ప్రభుత్వంలో ట్రాక్టర్ల ద్వారా నిరంతరం ఇసుక అక్రమ రవాణా చేస్తూ కొంత మంది నాయకులు అట్టి ఇసుకను పట్టణాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని ,ప్రభుత్వాలు మారినంత మాత్రాన సహజ వనరుల దోపిడీ ఆగడం లేదని , మారింది గతంలో లారీలు ద్వారా ఇప్పుడు ట్రాక్టర్ ల ద్వారా తరలించడ మేనని ఎద్దేవా చేశారు. ఈ అక్రమ రవాణా ఇదేవిధంగా కొనసాగితే రానున్న రోజుల్లో భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలకు తాగు సాగునీరు దొరకక చాలా ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతుందని, ఇప్పటికే చలివాగు పరివాహక ప్రాంతాల్లో బోరు ఎండిపోయి పంటలు పండే పరిస్థితి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత అక్రమ దందా కొనసాగుతున్న మైనింగ్ రెవెన్యూ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ అక్రమ ఇసుక దందాను అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు ఆకునూ రి జగన్, గంధం రాజశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలి

**- ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, జనవరి -20(పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, జనవరి నెలాఖరులోపు నిర్మాణ పనులు పూర్తి చేసి పరికరాలను అమర్చేందుకు అందుబాటు లోకి తీసుకొని రావాలని కలెక్టర్ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే 25 రోజులలో సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. చివరి దశలో ఉన్న భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి , సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.



# జనవరి 21న త్రాగు నీటి సరఫరా నిలిపివేత

**- ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్**

**పెద్దపల్లి, జనవరి-20 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, సుల్తానాబాద్ పట్టణాలు, పెద్దపల్లి , శ్రీరాంపూర్ , జూలపల్లి , ఓదెల, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలాలు, పాలకుర్తి మండలంలోని కొన్ని గ్రామాలలో జనవరి 21న త్రాగునీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ కే.పూర్ణ చందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.అంతర్గంలోని ముర్మురు వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ వద్ద సంపు పైప్ లైన్ నిర్వహణ పనులు నిమిత్తం జనవరి 21న త్రాగునీటి సరఫరా నిలిపి వేస్తున్నామని, దీనివల్ల పెద్దపల్లి మున్సిపాలిటీ, పెద్దపల్లి శ్రీరాంపూర్ మండలాలు, ఓదెల మండలంలోని కొంత భాగానికి త్రాగునీటి సరఫరా ఆగిపోతుందని, ప్రజలు దీనిని గమనించాలని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ ఆ ప్రకటనలో తెలిపారు.

# భద్రాద్రి జిల్లాలో విషాద ఘటన

**- బోధన చేస్తూ..గుండెపోటుతో టీచర్ హఠాన్మరణం**

**భద్రాద్రి కొత్తగూడెం,జనవరి20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రస్తుత కాలంలో రోజురోజుకీ గుండెపోటు మరణాలు ఎక్కువ అవుతున్నాయి. ఆ వయస్సు..ఈ వయస్సు అనే తేడా లేకుండా..చిన్న పిల్లలు నుంచి పెద్ద వయస్సు వరకు హార్ట్ స్ట్రోక్‌తో మరణిస్తున్నారు. .ఇది ఆందోళన కలిగిస్తోంది..ఉరుకుల పరుగుల జీవితం, స్ట్రెస్ ఆహారపు అలవాట్లు ఇవ్వన్నీ గుండెపోటుకు కారణం అవుతున్నాయి..అప్పటి వరకు హుషారుగా పని చేస్తూ..అందరితో కలివిడిగా గడిపిన వారు ఒక్కసారిగా కుప్పకూలి మరణిస్తున్నారు.. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో క్లాస్ రూమ్‌లో పాఠాలు బోధిస్తూ ఉపాధ్యాయుడు పిల్లి రమేష్(44) ఒక్కసారిగా కుప్పకూలి గుండెపోటుతో మరణించాడు ప్రభుత్వ ఉపాధ్యాయుడు. దీంతో విద్యార్థులు ,తోటి ఉపాధ్యాయులు.. ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. రమేష్ ప్రతి రోజూ ఖమ్మం నుంచి ఇల్లందు ప్రభుత్వ పాఠశాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం ఉదయం ఉపాధ్యాయుడు రమేష్ ఎప్పటి లాగానే ఇల్లందుకు చేరుకోగానే చాతిలో కొంచెం నొప్పి అనిపించడంతో.. ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి గ్యాస్ సమస్యకు సంబంధించిన టా÷-లబెట్స్ తీసుకొని వేసుకున్నారు. కాస్త ఉపశమనం అనిపించగానే పాఠశాలకు వెళ్లాడు. పాఠశాలకు వెళ్లి క్లాస్ రూమ్‌లో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పోయారు.తోటి ఉపాధ్యాయులు ఆయన్ను హుటాహుటిన ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి డాక్టర్లు సిపిఆర్ చేసి విశ్వప్రయత్నం చేసినప్పటికీ ప్రాణాలు నిలవలేదు. పరీక్షించిన వైద్యులు ఉపాధ్యాయుడు మృతి చెందాడని తెలపగానే తోటి ఉపాధ్యాయులు , విద్యార్థులు కన్నీటి పర్యంతం అయ్యారు. మృతి చెందిన ఉపాధ్యాయుడు స్కూల్ అసిస్టెంట్ హోదాలో ఫిజిక్స్ బోధిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# డ్రగ్స్ విక్రయిస్తున్న సాఫ్ట్వేర్ ఇంజనీర్ పట్టివేత

**హైదరాబాద్,జనవరి20 (పిసిడబ్ల్యూ న్యూస్):**నగరంలో మాదకద్రవ్యాలు విక్రయిస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.21 లక్షలు విలువైన 120 గ్రాముల ఎండీఎంఏ క్రిస్టల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు అదనపు ఆదాయం కోసమే ఈ డ్రగ్స్ దందా చేస్తున్నట్లు వెల్లడించారు. జమ్ముకశ్మీర్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్.. హైదరాబాద్‌లోని ఓ సంస్థలో పనిచేస్తున్నాడు. అదనపు ఆదాయం కోసం డ్రగ్స్ విక్రయిస్తున్నాడు. మందస్తు సమాచారం అందుకున్న సంగారెడ్డి జిల్లా టాస్క్‌ఫోర్స్, స్థానిక ఎక్సైజ్‌పోలీసులు.. పుణె నుంచి హైదరాబాద్‌కు వాహనంలో తీసుకొస్తున్న ఎండీఎంఏ కిస్టల్ డ్రగ్స్‌ను సీజ్ చేశారు. నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు మొదట డ్రగ్స్‌కు బానిసయ్యాడని.. వస్తున్న జీతమంతా వాటికే ఖర్చు అవుతుండడంతో డ్రగ్స్ విక్రయించడం మొదలు పెట్టినట్టు పోలీసులు తెలిపారు. క్రమంగా తోటి సాఫ్ట్‌వేర్ ఉద్యోగులకు డ్రగ్స్‌ను సరఫరా చేస్తున్నాడని వెల్లడించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# ప్రతి బ్యాంక్ ఏటీఎం వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీ గార్డ్స్, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేయాలి

**జగిత్యాల, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలు, సిసి కెమెరాల ఏర్పాటు, ఆర్థిక నేరాలు, గతంలో జరిగిన బ్యాంకు మరియు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా పరిధి లొపు 129 బ్యాంకు లు, సుమారు 90 ఎటిఎం సెంటర్స్ లను గుర్తించడం జరిందని అన్నారు. బ్యాంకులు, ఎటిఎంల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూచ తప్పకుండా పాటించాలని, ఎటిఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు, ఎటిఎం ల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సిసి కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఎటిఎంలలో, బ్యాంకులలో అలారం సిస్టమ్‌లతో పాటు సిసిటివి కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు.బ్యాంక్, ఏ టి ఎం ల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు






ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ, అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు. కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సిసిటివిలు పని చేకుండా చేసి దొంగతనాలకు పాల్పడుతారు. అదేవిధంగా డి వి ఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు కావున డివిఆర్‌లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు.ATMలలో డబ్బులు ఫిల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్‌లైన్ మరియు పోలీస్ స్టేషన్‌ల సంప్రదింపు నంబర్‌లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో మరియు వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు. ఈ సమావేశం లో డిఎస్పీ రఘు చందర్, SB ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**• గోదావరిలో నీరు కల్వకుండ 14 కోట్ల అనుమతుల కోసం వినతి • ట్రామ హాస్పిటల్ ఏర్పాటుకు కృషి, ఐసీయూ త్వరలో ప్రారంభిస్తాం, ధర్మపురిని రెవెన్యూ డివిజన్ గా చేస్తా: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ • వరదలలో నష్టపోయిన వారిని విశాఖ ట్రస్టు ద్వారా ఆదుకున్నాం • నరసింహస్వామి ఆలయానికి ఎంపీ నిధులు కేటాయిస్తా • కరకట్ట నిర్మాణానికి కేంద్ర జల శక్తి దృష్టికి తీసుకెళ్తా • పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**









**వెల్గటూర్, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా ధర్మపురి మున్సిపాలిటీలో టి మ.యు.ఎఫ్.ఐ.ట. సి. నిధుల ద్వారా మంజూరు అయినా 15 కోట్లకు సంబందించిన అభివృద్ధి కార్యక్రమాలకు మున్సిపల్ లోని పలు వార్డుల్లో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ జిల్లా అదనపు కలెక్టర్,అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. 7 వార్డులో చిల్డ్రన్స్ పార్కు కొరకు 30 లక్షల రూపాయలు,ఇందిరమ్మ కాలని,నక్కలపేట కాలని,లక్ష్మీ నరసింహ కాలని ఎంట్రెన్స్ అర్చ్ నిర్మాణానికి 20 లక్షల రూపాయలు,3,4 వ వార్డులో సీ.సీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి 177.50 కోట్ల రూపాయలు,7 వ వార్డులో సీ.సీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి 395.60కోట్ల రూపాయలు,11,12,13,14 వార్డుల్లో సీ.సీ రోడ్లు,డ్రైనేజీల నిర్మాణానికి 244.00 కోట్ల రూపాయలు, ఎన్.హెచ్ ఎం.ఫండ్ కింద సుమారు 13 లక్షల రూపాయలతో 7 వ వార్డులో బస్తీ దవాఖాన నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూఇప్పటికే గోదావరిలో మురుగు నీరు కలవకుండా ఒక సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు 14 కోట్ల రూపాయల మంజూరుకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరడం జరిగిం,అదే విధంగా ఫ్లడ్ వాల్ ఏర్పాటు గురించి కూడా ఎంపి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మేట్పల్లి దగ్గర ఉన్న డబ్బా పైన ఆధార పడాల్సి వస్తుంది,ఎక్కడైనా పైప్ లైన్లు మరమ్మతులు జరిగితే 2,3 రోజుల నీరు లేక ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుంది.అమృత్ స్కీమ్ ద్వారా ధర్మపురి ప్రజల త్రాగు నీటి సమస్యకు పరిష్కారం చేస్తాం. త్వరితగతిన పూర్తి చేయాలనీ అధికారులకు సూచిస్తున్నం అని ఆయన అన్నారు. వెంటనే స్పందించి వారు ఒక టిఎంసి నీటిని గోదావరిలో వ టి యు ఎఫ్.ఐ.డి.సి. నిధుల్లో ప్రత్యేకంగా నూతనంగా కరెంట్ పోల్స్ వేయడానికి,11కె.వి పోల్స్ తరలింపు,లైన్ల పొడిగింపు వంటి వాటికోసం 1కోటి 15 లక్షల రూపాయలు కేటాయించడం జరిగింది అని అన్నారు. రేషన్ కార్డుల పంపిణీ విషయంలో కూడా లిస్టులో పేర్లు రానివారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు,ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు,అర్హులైన లబ్ధదారులకు ఇందిరమ్మ ఇళ్లను అందించే బాధ్యత నేనే స్వయంగా తీసుకుంట.ధర్మపురి నియోజకవర్గం లో ట్రామ హాస్పిటల్ ఏర్పాటు కోసం ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దృష్టికి తీసుకెల్లడం జరిగింది,మరో పది రోజుల్లో ధర్మపురి ప్రభుత్వ ఆసుపత్రి లో ఐ.సి.యు ప్రారంభించేందుకు కృషి చేస్తాముం,ధర్మపురిలో రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని,ఒక రిజిస్ట్రార్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని సంబంధిత మంత్రికి వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఎంపీ వంశీకృష్ణ మాట్లాడుతూ మిషన్ భగీరథ కాకతీయ పథకాలను సద్వినియోగం చేసుకోవడంలో గత ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు. అమృత్సర్ పథకం కింద రెండు కోట్ల వ్యయంతో త్రాగునీటి సమస్య పరిష్కరిస్తాం. ధర్మపురి ప్రజలకు విశాఖ ట్రస్టు ద్వారా గోదావరి వరదల వలన నష్టపోయిన వారిని ఆదుకున్నామని గుర్తు చేశారు. గోదావరి కరకట్ట నిర్మాణానికి కేంద్ర జనశక్తి దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఎం.పీ నిధులు కేటాయిస్తామన్నారు.

# గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి: కలెక్టర్ ప్రావిణ్య

**హనుమకొండ, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించిన సర్వేను త్వరగా పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక, శాయంపేటలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు సంబంధించి సాగుతున్న సర్వేను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించి సర్వే ఏ విధంగా జరుగుతుందని కలెక్టర్ అధికారులను, ఇందిరమ్మ కమిటీ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ లను కలెక్టర్ పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ను గురించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ రైతు భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాల ప్రకారం అర్హుల వివరాలను నమోదు చేయాలన్నారు. సర్వే అధికారులు రూపొందించిన జాబితాను ఈనెల 21వ తేదీ నుంచి జరగనున్న గ్రామసభలలో ఉంచి సభ నిర్ణయం ప్రకారం ఆమోదం తెలపాలన్నారు. లేఅవుట్ భూములు, పరిశ్రమలకు కేటాయించిన భూములు, నాలా కింద ఉన్న భూములకు ఈ పథకం వర్తించదు కాబట్టి సాగులో ఉన్న భూముల వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించి ప్రభుత్వ మార్గదర్శకాలు అయిన పొలం లేని పేదలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉండి 20 రోజులపాటు పనిచేసిన వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తిస్తుందన్నారు. గ్రామసభ ఆమోదం మేరకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకొని ఉండాలని, ఒకవేళ దరఖాస్తు చేసుకోని వారైతే ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామసభలో కూడా నూతన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని, వచ్చిన దరఖాస్తులను విచారించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంతకుముందు దరఖాస్తు చేసుకున్న వారే కాకుండా ఇప్పుడు ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ల వద్ద దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారిని గ్రామ సభ ద్వారా గుర్తించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను అందించేందుకు దరఖాస్తుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఎవరు కూడా గడువు అయిపోతుందని ఆందోళన చెందవద్దని కలెక్టర్ సూచించారు. అక్కడికి వచ్చిన స్థానిక మీడియా ప్రతినిధులతో కలెక్టర్ మాట్లాడారు. మంగళవారం నుండి ప్రారంభమయ్యే గ్రామసభల నిర్వహణ గురించి అధికారులతో చర్చించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు సంబంధించిన దరఖాస్తుల పై విచారణ ఎలా జరిగిందని వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. అన్ని గ్రామపంచాయతీలలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల కోసం హెల్ప్ డెస్కను సంప్రదించి ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునే విధంగా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డిఓ డాక్టర్ కె.నారాయణ, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, తహసిల్దార్ సత్యనారాయణ, ఆయా గ్రామాల ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.








# గ్రామసభ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**టేకుమట్ల, జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** గ్రామసభలు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగాసోమవారం టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట,ఆశిరెడ్డిపల్లి, పంగిడిపల్లి గ్రామ పంచాయతీల్లో మంగళవారం జరుగనున్న గ్రామసభల ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహణ సమాచారం ప్రజలకు తెలిసేలా డప్పు సాటింపు ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేయనున్న సందర్భంగా ఈ నెల 16వ తేదీ నుండి 20 వ తేదీ వరకు రెవెన్యూ, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వ్యవసాయ యోగ్యమైన, వ్యవసాయం చేయని భూముల సమగ్ర సమాచారం సేకరణ చేసారని తెలిపారు. అట్టి జాబితాను గ్రామసభల్లో లబ్ధిదారుల జాభితా చదివి వినిపినించి తుది జాభితా తయారు చేయనున్నట్లు తెలిపారు. నూతన రేషన్ కార్డులకు గ్రామ సభలలో దరఖాస్తుల స్వీకరించాలని తెలిపారు. రేషన్ కార్డులు జారీ అనేది నిరంతర ప్రక్రియని ఆయన పేర్కొన్నారు. రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ



భరోసా పథకాలను ప్రభుత్వం ఈ నెల 26 న శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. రైతు భరోసా, నూతన రేషక్ కార్డులు జారీకి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియకు క్షేత్రస్థాయి విచారణ చేశారన్నారు. అట్టి జాభితాను గ్రామ సభలలో ఫైనల్ చేయనున్నామని తెలిపారు.నేటి నుండి 24 వరకు నిర్వహించే గ్రామసభలకు విస్తృతమెన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామ సభలకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రజలకు త్రాగునీరు, నీడ వంటి కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించాల న్నారు. సమస్యాత్మక ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని స్పష్టం చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ లు జారీ చేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల జారీ ఇందిరమ్మ ఇండ్ల పథకం నిరంతరం ప్రక్రియ అని చివరి లబ్ధిదారుల వరకు అందించడం జరుగుతుందని ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. నేటి నుంచి 24 వ తేదీ వరకు నిర్వహించే గ్రామ సభలలో మండల, గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారు లు పాల్గొనాలని సూచించారు. విధులు నికేటాయించి న సిబ్బంది, అధికారులు తప్పని సరిగా గ్రామసభల్లో పాల్గొనాలని ఎలాంటి. మినహాయింపు లేదని ఆయన స్పష్టంగా చేశారు. అత్యవసర పరిస్థితిలో తన అనుమతి తీసుకోవాలని, గ్రామ సభలకు గైర్హాజరైతే తగు చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. గ్రామసభలు నిర్వహణలో పక్కాగా మినిట్స్ నమోదు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన దరఖాస్తులు రిజిష్టర్ లో నమోదు చేయాలన్నారు. అంతకు ముందు రాఘవవరెడ్డిపేటలో వంగా మల్లయ్య ఇంటి వద్ద జరుగుతున్న విచారణ ప్రక్రియను తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శైలజ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో అనిత, వ్యవసాయ అధికారి కళ్యాణి, ఆర్ఐ సంతోష్, ఏఈఓ రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## సైఫ్ కేసులో కోర్టులో ఇద్దరు లాయర్ల మధ్య గొడవ

**ముంబై,జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవపడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడిచేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి అతడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలోనే మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒక టీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు లాయర్లు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడికి న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ సహా చిన్నచిన్న పనులు చేసేవాడు. ఆ ఇల్లు నటుడు సైఫ్ అలీఖాన్‌దని తనకు తెలియదని, కేవలం చోరీ కోసమే అందులో ప్రవేశించినట్టు నిందితుడు తెలియజేసినట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

## ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలి: అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ





**పెద్దపల్లి, జనవరి 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా తమ కాళ్ళ మీద తాము నిలబడేందుకు ప్రయత్నం చేయాలని రామగుండం నగర మేయర్ బంగి అనిల్ కుమార్ అన్నారు. సోమవారం స్వశక్తి మహిళలు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఫుడ్ కోర్ట్ ను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి సోమవారం సాయంత్రం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక వేత్తలుగా మహిళలు ఎదగడానికి ప్రభుత్వం అనేక ప్రోత్సాహకాలను అందిస్తుందని అన్నారు. రామగుండం శాసన సభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ , జిల్లా మంత్రివర్యులు శ్రీధర్ బాబు , రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి సహకారంతో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని రామగుండం స్వశక్తి మహిళలు క్యాంటీన్లు , ఇతరత్రా స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ మాట్లాడుతూ మెప్మా సహకారంతో రుణాలు పొంది స్వయం ఉపాధి యూనిట్లు స్థాపించుకొని స్వశక్తి మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. మొబైల్ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన 22 వ డివిజన్ క్రషర్ నగర్ కు చెందిన సిరి చందన మహిళా పొదుపు సంఘం ( కల్ప వృక్షం మహిళా సమాఖ్య ) సభ్యురాళ్లను అభిన%శీ%దించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాల రాజ్ కుమార్ , శంకర్ నాయక్ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య, నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , ఆర్ పిలు , సిరి చందన మహిళా పొదుపు సంఘం సభ్యురాళ్ళు లావణ్య , సంధ్యా రాణి , పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు నూనె లతా మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడిటోరియం నిర్మాణం కోసం భూమిని పరిశీలించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూరు ప్రతినిధి ,జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబా జిల్లా తొర్రురు పట్టణ కేంద్రంలో ఆడిటోరియం నిర్మాణం కోసం స్థానిక ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సోమవారంభూమిని పరిశీలించారు. ఈ ఆడిటోరియం నిర్మాణం టియుఎఫ్ఐడిసి నిధుల నుండి రూ. 5.25 కోట్ల వ్యయంతో చేపట్టబడనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానికులతో కలిసి నిర్మాణానికి అనువైన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆడిటోరియం పూర్తయిన తర్వాత పట్టణ ప్రజలకు సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర ప్రజావసరాలు తీర్చడానికి ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు స్థానిక యువత మరియు ప్రజలకు బహుముఖ ప్రయోజనాలను అందించనుందని వారు తెలిపారు.భవన నిర్మాణానికి సంబంధించి సూచనలు అందించారు. నిర్మాణం వేగంగా పూర్తి కావడం కోసం అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజలలో హర్షాతిరేకాలను కలిగించింది.ఈ ఆడిటోరియం నిర్మాణం పూర్తవడంతో పట్టణం అభివృద్ధిలో మరొక కీలక ముందడుగు పడనుంది.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, పట్టణ మండల అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## విద్యార్థి దశ నుంచి రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

**- విద్యార్థులకు మంత్రి పొన్నం సూచన**



**హైదరాబాద్,జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణ విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలని విద్యార్థులకు కు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నాచారంలోని డీపీఎస్ స్కూల్లో సోమవారం చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించారు. విద్యార్థులు రోడ్డు భద్రత, ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను తెలుసుకునేలాగా ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరై మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రసంగించారు. విద్యార్థి దశలోనే ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించేందుకు ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు. గతంలో రోడ్డు భద్రత అవగాహనపై వారోత్సవాలు ఉండేవని, ఇప్పుడు వాటి స్థానంలో రోడ్డు భద్రతా మాసోత్సవాలు తీసుకొచ్చామన్నారు. రవాణా శాఖలో కొత్తగా స్క్రాప్ పాలసీ, ఈవీ పాలసీ తీసుకొచ్చామని పేర్కొన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ పాటించి.. మీ తల్లిదండ్రులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో పొల్యూషన్ కంట్రోల్ చేయడానికి స్క్రాప్ పాలసీ తెచ్చామని చెప్పారు. రోడ్ సేఫ్టీపై విద్యార్థి దశలోనే ట్రాఫిక్ అవగాహన కల్పించేందుకు పాఠ్య పుస్తకంలో ట్రాఫిక్ అవేర్నెస్?పై ఒక పాఠంగా చేర్చేందుకు ప్రణాళికలు చేస్తున్నామని పేర్కొన్నారు. స్కూల్?లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ఏర్పాటుకు సహకరించిన డీపీస్ స్కూల్ యాజమాన్యానికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

## ఏడాదిలో ఏం చేశావ్ రేవంత్ రెడ్డి?

**• మరోమారు అసహనం వ్యక్తం చేసిన కెటిఆర్**



**హైదరాబాద్,జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఈ ఏడాది కాలంలో రూ. లక్షా 40 వేల కోట్లు అప్పు చేసి ఏం పీకినవ్ రేవంత్ రెడ్డి..? అంటూ మరోమారు కెటిర్ తన అసహన భాషలో మాట్లాడారు. ఏడాదిలో ఏంచేశారని అడగడానికి ఆయన తన వల్గర్ లాంగ్వేజీలో ప్రశ్నించారు. ఒక కొత్త ఇటుక పెట్టినవా, ఒక కొత్త పైప్ లైన్ వేసినావా, ఒక కాలువ తవ్వినవా, ఒక కార్మికుడికి లాభం తెచ్చవా, ఒక ఆడబిడ్డకు రూ.2500 ఇచ్చావా, తులం బంగారం ఇచ్చవా..? ఏం పీకినవ్ సంవత్సరంలో అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ కార్మిక విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చాలా హామీలు ఇచ్చింది.. హామీల అమలు కోసం నిలదీస్తే మీకు జీతాలు ఇచ్చుడే ఎక్కువ అని ఉద్యోగులను బెదిరిస్తున్నారు. కేసీఆర్ అప్పులపాలు చేసిపోయారు అని చెబుతుండ్రు. ఈ తప్పుడు ప్రచారాన్ని, పనికిమాలిన వెధవ ప్రచారాన్ని తిప్పికొట్టాల్సిన బాధ్యత మనపైనే ఉంది. వాళ్లు మాట్లాడే మాటలు పచ్చి బక్వాస్ మాటలు, బోగస్ మాటలు. ఎలా అంటే.. 2014లో రాష్ట్రం ఏర్పడినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మనకు అప్పజెప్పారు. మన రాష్ట్రం మీద ఉన్న అప్పు ఆనాడురూ. 72 వేల కోట్లు. తలసరి ఆదాయం రూ. లక్షా 14 వేలు. రూ. 369 కోట్లు రెవెన్యూ మిగులు ఉండే. మనం దిగిపోయినాడు.. తలసరి ఆదాయం రూ. 3 లక్షల 56 వేలకు తీసుకుపోయిండు కేసీఆర్. రెవెన్యూ మిగులు రూ. 5,944 కోట్లతో కాంగ్రెస్‌కు అప్పజెప్పాం. కేసీఆర్ సంపదను పెంచిండు. పాతబాకీలు కట్టుకుంటూ.. అన్ని సమస్యలను పరిష్కరించుకుంటూ.. చేసిన అప్పు మొత్తం 4 లక్షల 17 వేల కోట్లు. ఇది అప్పు కాదు పెట్టుబడి. అనేక ఇరిగేషన్ ప్రాజెక్టులను కట్టిండు.. కాళేశ్వరం, పాలమూర రంగారెడ్డి, సీతారామ, దామరచర్ల విద్యుత్ కేంద్రం, మెడికల్ కాలేజీలు, రైతు వేదికలు నిర్మించి సంపదను సృష్టించిండు. కేసీఆర్ మన భవిష్యత్ కోసం పెట్టుబడి పెట్టిండు అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే హామీలన్నీ అమలు చేస్తామని భట్టి విక్రమార్కతో పాటు అందరూ మాట్లాడారు. కానీ చేసిందేమీ లేదు. రిటైర్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తలేరు. డీఏలు పెండింగ్‌లో ఉన్నాయి. పీఆర్సీకి దిక్కు లేదు. ఎప్పుడైనా మనం ఆస్తులు, అప్పులు చూడాలి. ఒక్క ఏడాదిలో రేవంత్ రెడ్డి ఒక లక్షా 40 వేల కోట్ల అప్పు చేసిండు. కేసీఆరేమో ఏడాదికి రూ. 40 వేల కోట్లు అప్పు చేసి అభివృద్ధి కోసం ఖర్చు పెట్టిండు. కానీ రేవంత్ రెడ్డి చేసిన లక్షా 40 వేల కోట్ల అప్పుతో.. కొత్త ఇటుక పెట్టావా.. కాల్వ తవ్వినావా.. రైతుబంధు పెంచావా.. 2500 ఇచ్చావా.. తులం బంగారం ఇచ్చావా.. స్కూటీ ఇచ్చావా.. మరి ఏం పీకినవ్ వన్ ఇయర్‌లో.. మరి లక్షా 40 వేల కోట్లు ఎక్కడ పోయాయి రేవంత్ రెడ్డి..? కేసీఆర్ సాగునీరు తెచ్చిండు, మంచినీరు మంచిగా చేసిండు. రోడ్లు బాగు చేసిండు. సంక్షేమం చేసిండు. కార్మికులను కర్షకులను మంచిగా చూసుకుండు. ఒక్కటి మాత్రం రేవంత్ చేసిండు.. ఢిల్లీకి మూటలు మాత్రం జోరుగా మోసిండు.. వేల వేల కోట్లు పంపి కుర్చీని కాపాడుకుంటున్నాడు అని కేటీఆర్ ఆరోపించారు.

## మంచు మనోజ్‌కు షాక్

**• మోహన్‌బాబు వల్లే బాగుపడ్డామని హాస్టల్ యజమానులు వెల్లడి**



**హైదరాబాద్,జనవరి 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మంచు మనోజ్‌కు తిరుపతి ఏ రంగంపేట హాస్టల్ యజమానులు షాక్ ఇచ్చారు. తమకు ఎలాంటి సమస్యలు లేవని.. పైగా మోహన్ బాబు విద్యాసంస్థల వల్లే తాము బాగుబడ్డామని తెలిపారు. ఈ మేరకు మంచు మనోజ్‌కు హాస్టల్ యజమానులు లేఖ రాశారు. "మనోజ్ .. మీరు మాకేదో సమస్యలు ఉన్నట్టు అవి మీకు చెప్పినట్లు మీడియాలో మాట్లాడుతున్నారు. హాస్టల్స్ విద్యార్థులకు యాజమాన్యంతో సమస్యలు లేవు.. వర్సిటీల యాజమాన్యంతోనూ విద్యార్థులకు సమస్యలు లేవు. మాకు ఏ సమస్యలు లేవు... ఒకవేళ ఉన్నా వాటిని మోహన్ బాబు, మంచు విష్ణుతో చెప్పుకుంటాం.. వారు మా సమస్యలను సామరస్యంగా పరిష్కరిస్తారు" అని అన్నారు. "మోహన్ బాబు స్థాపించిన విద్యాసంస్థల వల్లే ఈ పాత్రంలో భూముల అభివృద్ధి జరిగింది. పండుగ రోజు మీరు విశ్వవిద్యాలయాల గేటును తన్నటం చూసి ఆశ్చర్యపోయాం.. ఎంతో మందికి ఉద్యోగాలను ఉపాధిని అందించిన విశ్వవిద్యాలయాలవి.. మనోజ్ మీ స్వార్థం కోసం మా బ్రతుకులతో ఆడుకోకండి.. మమల్మి రోడ్డుకి లాగకండి. మీకు, మీ కుటుంబసభ్యులకు సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలి. మా సమస్యలను మీకు చెప్పుకున్నట్లు మీడియాలో ప్రచారం చేయడం సరికాదు. మనోజ్ చెప్పింది పచ్చి అబద్ధం. అత్యంత దారుణం" అంటూ ఏ.రంగంపేట, సాయినాథ్ ప్రైవెట్ హాస్టల్స్ యాజమాన్యం లేఖలో పేర్కొంది. తిరుపతిలోని 39 మంది హాస్టల్స్ ప్రతినిధులు సంతకాలు చేసి లేఖ రాశారు. కాగా.. తిరుపతిలోని మోహన్ బాబు విద్యాసంస్థల్లో విద్యార్థులు సమస్యల్లో ఉన్నారని మంచు మనోజ్ ఎక్కడ మీడియాతో మాట్లాడినా పదేపదే చెబుతున్నారు. తిరుపతి చుట్టుపక్కల ఉన్న హాస్టల్ యజమానులు.. విద్యార్థులను దోచుకుంటున్నారని, పెద్ద మొత్తంలో చార్జీలను వసూలు చేస్తున్నారని, సరైన భోజనం పెట్టడం లేదని మనోజ్ చెప్పుకొచ్చారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా హాస్టల్స్ సిబ్బందితో యాజమాన్యం కుమ్మక్కై.. హాస్టల్స్ పరిస్థితిపై విద్యార్థులు చెప్పినా.. వారికే చెడు చేసే విధంగా వ్యవహరిస్తున్నారని... హాస్టల్స్ దోపిడీని ప్రశ్నించాలని మనోజ్ చెబుతూ వస్తున్నారు. అయితే మనోజ్ చెబుతున్నవన్నీ అబద్ధాలే అని లేఖలో హాస్టల్స్ యాజమాన్యం పేర్కొంది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం కూడా జోక్యం చేసుకోవాల్సి పరిస్థితులు కనిపిస్తున్నాయి. విద్యార్థుల సమస్యలు, హాస్టల్‌లో సౌకర్యాలు, భోజన సదుపాయాలు, ఫీజుల వివరాలపై ప్రభుత్వం విచారణ జరపాల్సిన అవసరం ఈ లేఖ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది.